CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 37 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 14 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :37 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 14 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# జోగి రమేష్ చెప్తేనే చేశా..!

## జనార్దన్ రావు సంచలన వీడియో రిలీజ్

- నకిలీ మద్యం కేసులో సంచలనం... జోగి రమేశ్ చెబితేనే చేశానన్న జనార్ధన్ రావు
- మాజీ మంత్రి జోగి రమేశ్ చెప్పడంతోనే ఈ పని చేశానని వెల్లడి
- టీడీపీ ప్రభుత్వంపై బురద జల్లేందుకే ఈ కుట్ర పన్నారని ఆరోపణ
- జోగి రమేశే సొంత మనుషులతో లీక్ చేయించారని వెల్లడి
- ఇచ్చి సాక్షి మీడియాతో రైడ్ చేయించారని వ్యాఖ్య
- బెయిల్ ఇప్పిస్తానని చెప్పి మోసం చేశారని వీడియోలో ఆవేదన



పెన్ పవర్ డెస్క్:నకిలీ మద్యం తయారీ కేసులో అరెస్టయిన నిందితుడు జనార్ధన్ రావు... మాజీ మంత్రి జోగి రమేశ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్నది జోగి రమేశేనని, ఆయన ఆదేశాల మేరకే తాను నకిలీ మద్యం తయారు చేశానని ఒక వీడియో ద్వారా తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంపై బురద జల్లేందుకే ఈ కుట్ర పన్నారని ఆయన ఆరోపించడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది.జనార్ధన్ రావు కథనం ప్రకారం, గత ప్రభుత్వ హయాంలోనే తాము నకిలీ మద్యం తయారు చేసినప్పటికీ, ప్రభుత్వం మారడంతో ఆపేశామని తెలిపారు. అయితే, టీడీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసేందుకు జోగి రమేశ్ తమను మళ్లీ ప్రోత్సహించారని వెల్లడించారు. "ముందుగా ఇబ్రహీంపట్నంలో ప్లాన్ చేశాం. కానీ, చంద్రబాబుపై బురద జల్లాలంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె సరైన ప్రదేశమని జోగి రమేశ్ చెప్పారు. ఆర్థిక సాయం కూడా చేస్తామని హామీ ఇచ్చారు" అని జనార్ధన్ రావు వివరించారు. ఈ పథకంలో భాగంగా తనను ఆఫ్రికాలోని తన మిత్రుడి వద్దకు పంపించారని పేర్కొన్నారు.అయితే, ఈ వ్యవహారాన్ని బయటపెట్టింది కూడా జోగి రమేశేనని జనార్ధన్ రావు ఆరోపించారు. "ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు తన మనుషులతోనే జోగి రమేశ్ లీక్ ఇచ్చారు. రైడ్‌కు ముందురోజు ఇబ్రహీంపట్నంలో సరుకు పెట్టించి, ఆ తర్వాత సాక్షి మీడియాకు సమాచారం ఇచ్చి రైడ్ చేయించారు. అనుకున్నట్లే చంద్రబాబు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది" అని ఆయన అన్నారు.

వివరాలు 2లో..

## నకిలీ మద్యం కేసులో కీలక మలుపు...

### సిట్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు



- కల్తీ మద్యం దందాపై సర్కార్ ఉక్కుపాదం
- దర్యాప్తు కోసం నలుగురు సభ్యులతో సిట్ ఏర్పాటు
- సిట్ చీఫ్‌గా ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ నియామకం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు నలుగురు సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక

వివరాలు 2లో..



## సీఆర్డీఏ భవనం ప్రారంభం...

### ప్రతి ఫ్లోరును పరిశీలించిన సీఎం చంద్రబాబు

- రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- పనుల పూర్తికి నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అధికారులకు ఆదేశం
- వర్షాలు తగ్గాక పనులు పరుగులు పెట్టించాలని స్పష్టమైన సూచన
- నిధుల కొరత లేదని, ఆర్థిక శాఖతో మాట్లాడతానని హామీ
- సీఆర్డీఏ నూతన భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి
- సమీక్షలో మంత్రులు పెమ్మసాని, నారాయణ, పలువురు ఎమ్మెల్యేలు

పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి పనికి నిర్దిష్ట గడువు నిర్దేశించుకుని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిధుల గురించి ఆందోళన అవసరం లేదని, ప్రభుత్వ సహకారం సంపూర్ణంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో సీఆర్డీఏ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన రాజధాని నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.అంతకుముందు,

వివరాలు 2లో..

## ఐపీఎస్ సంజయ్‌కు ఏసీబీ కోర్టులో నిరాశ.. బెయిల్ పిటిషన్ కొట్టివేత

- నిధుల దుర్వినియోగం కేసులో జైల్లో ఉన్న సంజయ్
- బెయిల్ కోసం కోర్టులో పిటిషన్
- ఏసీబీ న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు



పెన్ పవర్ డెస్క్: ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో అరెస్టయిన సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ కుమార్‌కు విజయవాడ ఏసీబీ కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌ను

వివరాలు 2లో..

## ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన సీఎం చంద్రబాబు

- విశాఖలో రూ. 86 వేల కోట్లకు పైగా పెట్టుబడితో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
- నేడు గూగుల్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కీలక ఒప్పందం
- కర్నూలు, విశాఖ కార్యక్రమాలకు ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై వినతి
- రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు మద్దతు కోరిన సీఎం



వివరాలు 2లో..

## భూటాన్ నష్టపరిహారం చెల్లించాలి మమతా బెనర్జీ డిమాండ్

- బెంగాల్ వరదలకు భూటాన్ నుంచి వచ్చిన నీరే కారణమన్న మమత
- కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఆర్థిక సాయం అందించలేదని ఆరోపణ
- వరదల కారణంగా ఇప్పటివరకు 32 మంది మృతి



పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్‌ను అతలాకుతలం చేసిన వరదల విషయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పొరుగు దేశమైన భూటాన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. భూటాన్ నుంచి ఆకస్మికంగా వెల్లువెత్తిన నీటి ప్రవాహం వల్లే తమ రాష్ట్రంలో తీవ్ర నష్టం వాటిల్లిందని, దీనికి

వివరాలు 2లో..

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

- కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో ట్రంప్ కీలక పాత్ర పోషించారన్న ఇజ్రాయెల్
- ఇజ్రాయెల్ చట్టసభ కనేసెట్ స్టాండింగ్ ఒవేషన్
- వచ్చే సంవత్సర నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ పేరును ప్రతిపాదిస్తామన్న ఇజ్రాయెల్



పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. ట్రంప్ వంటి వ్యక్తులు ప్రపంచానికి మరింత మంది అవసరమని ఆకాంక్షించింది. ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదర్చడంలో కీలక పాత్ర పోషించినందుకు బెంజమిన్ నేతన్యాహు ప్రభుత్వం ట్రంప్‌కు ఘనంగా కృతజ్ఞతలు తెలిపింది. ఇజ్రాయెల్ చట్టసభ కనేసెట్ ఆయనకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చింది.

వివరాలు 2లో..

## రాహుల్ గాంధీ 'ఓటు చోరీ' వ్యాఖ్యలు... సిట్ విచారణ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం

- రాహుల్ 'ఓటు చోరీ' ఆరోపణలపై సిట్ విచారణకు నో
- సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం
- రాజకీయ వివాదాలకు కోర్టులు వేదిక కాదని స్పష్టీకరణ
- ప్రత్యామ్నాయ వేదికలను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచన
- 'ఓటు చోర్ - గద్దీ ఛోడ్' అంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యల దుమారం



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన 'ఓటు చోరీ' ఆరోపణ లపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణ జరిపించాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఇది రాజకీయ స్వభావం ఉన్న అంశమని, దీని కోసం న్యాయ స్థానాలను వేదిక చేసుకోరాదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

వివరాలు 2లో..

## పోలీస్ శాఖను మూసేయడమే మేలు.. ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు



- తిరుమల పరకామణి కేసులో పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహం
- సీఐడీలో ఐజీ పోస్టు లేదన్న వాదనపై తీవ్ర అసహనం
- ఆధారాలు తారుమారు చేయడానికే జాప్యమని అనుమానం
- రికార్డులు వెంటనే సీజ్ చేయాలని హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ ఈ నెల 17కు వాయిదా

వివరాలు 2లో..

## విశాఖలో గూగుల్ ఏఐ హబ్... నేడు ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం

- విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు రంగం సిద్ధం
- సుమారు రూ.87,250 కోట్లతో భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- ఢిల్లీలో నేడు ఏపీ ప్రభుత్వం, గూగుల్ మధ్య అవగాహన ఒప్పందం
- విశాఖను ఏఐ సిటీగా మార్చడమే ప్రధాన లక్ష్యం
- లక్షల సంఖ్యలో యువతకు ఉద్యోగావకాశాలు కల్పన
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల భవిష్యత్తును మార్చే దిశగా ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. టెక్నాలజీ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.87,250 కోట్లు) భారీ పెట్టుబడితో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వైసీపీ నేతల్లో అసంతృప్తులు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితులు క్షణం క్షణం మారిపోతున్నాయి. ఏపీలో ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలవడంతో ఆ పార్టీలో కీలకంగా పనిచేసిన పలువురు నేతలు అధికార కూటమివైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో ఆ పార్టీ భవిష్యత్తు లేదని భావించిన నేతలు, వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ స్థిరత్వం కోసం టిడిపి జనసేన పార్టీలలో చేరారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారినట్లు తెలుస్తోంది. తాజాగా ఆ నేతల్లో కొందరు మళ్లీ వైసీపీ వైపు మొగ్గుచూపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.జిల్లాల వారీగా చూస్తే, వైసీపీని విడిచి వెళ్లిన వారిలో చాలా మంది కొత్త పార్టీల్లోసరైన గుర్తింపు పొందలేదనే భావన కలిగింది. ముఖ్యంగా మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి , ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటి నేతలకు కూటమి ప్రభుత్వంలో పెద్దగా ప్రాధాన్యం దక్కలేదని అంటున్నారు. ఒకప్పుడు జిల్లాల్లో ప్రభావవంతమైన నేతలుగా ఉన్న వీరు ఇప్పుడు కొత్త పార్టీల్లో రెండో శ్రేణి నేతలుగా మారిపోయిన పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు మాజీ ఎమ్మెల్యేలు ఉదయభాను,కిలారు రోశయ్య , పెండెం దొరబాబు వంటి వారు తమ స్థాయిని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా, పార్టీ అంచనాలకు తగ్గ గుర్తింపు అందలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉదయభాను ఎన్టీఆర్ జిల్లా జనసేనఅధ్యక్షుడిగా పని చేస్తున్నప్పటికీ, పెద్దగా రాజకీయ ప్రభావం చూపలేకపోయారు. ఇదే సమయంలో దొరబాబు పిఠాపురం ప్రాంతంలో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ, ఆయనకూ పెద్దగా అవకాశాలు రాలేదు.వైసీపీకి చాలా కాలంసన్నిహితుడిగా ఉన్న మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి అయితే రాజకీయ సన్యాసం ప్రకటించి పూర్తిగా పార్టీకి దూరమయ్యారు. కానీ పార్టీని విడిచి వెళ్లిన ఇతర నేతలు మాత్రం ఇప్పుడు మళ్లీ పాత గూటికి చేరాలా అనేఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వీరిలో కొందరు ఇప్పటికే వైసీపీ నాయకులతో అనధికారికంగా సంప్రదింపులు ప్రారంభించినట్టు చెబుతున్నారు. మరికొందరు మాత్రం జగన్ మోహన్ రెడ్డి నుంచి ఆహ్వానం వస్తే తిరిగిచేరతామని భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ నేతల పరిస్థితి “ముందుకెళ్తే నుయ్యి, వెనక్కి వస్తే గొయ్యి” అన్నట్లు మారింది. కొత్త పార్టీల విధానం, పనితీరు తమ రాజకీయ ధోరణికి సరిపోకపోవడం వల్ల వారుఅసహనంతో ఉన్నారని చెబుతున్నారు. తమ గత రాజకీయ జీవితం వైసీపీ, అంతకు ముందు కాంగ్రెస్ వాతావరణంలో సాగిందని, ఇప్పుడు కూటమి పార్టీల ధోరణి పూర్తిగా భిన్నంగా ఉందని కొందరు సన్నిహితుల వద్దవాపోతున్నారని సమాచారం.ఇలా, ఈ రాజకీయ వలసదారుల భవిష్యత్తు ఏ దిశలో సాగుతుందో, నిజంగా ఎవరైనా మళ్లీ వైసీపీలో చేరుతారా లేదా అన్నది చూడాల్సిందే. కానీ ఈ ప్రచారం మాత్రం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తావిస్తోంది.

## పోలీస్ శాఖను మూసేయడమే మేలు.. ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

తిరుమల పరకామణి కేసు విచారణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ పోలీసుల పనితీరుపై హైకోర్టు తీవ్రస్థాయిలో మండిపడింది. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరగడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఏకంగా రాష్ట్ర పోలీస్ శాఖను మూసివేయడమే మేలని సంచలన వ్యాఖ్యలు చేసింది.పరకామణిలో జరిగిన అవకతవకలకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకోవాలని సెప్టెంబర్ 19న ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇంతవరకు ఆ పని పూర్తి చేయకపోవడాన్ని న్యాయస్థానం తప్పుబట్టింది. దీనిపై సీఐడీ ఇచ్చిన వివరణపై మరింత అసహనం వ్యక్తం చేసింది. సీఐడీలో ఐజీ స్థాయి అధికారి పోస్టు ఖాళీగా ఉందని, అందుకే ఆదేశాలు అమలు చేయలేకపోయామని చెప్పడంపై తీవ్రంగా స్పందించింది.“ఒక పోస్టు లేదనే కారణంతో కోర్టు ఉత్తర్వులను పక్కన పెడతారా? డీజీపీ, మొత్తం పోలీస్ శాఖ నిద్రపోతోందా? ఇదేనా మీరు పనిచేసే విధానం?” అని ఉన్నత న్యాయస్థానం పోలీసులను సూటిగా ప్రశ్నించింది. ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, కేసుకు సంబంధించిన కీలక ఆధారాలను తారుమారు చేసేందుకే ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేసింది.తక్షణమే ఐజీ స్థాయి అధికారిని నియమించి, తమ నిబద్ధతను చాటుకోవాలని పోలీస్ శాఖకు హైకోర్టు సూచించింది. పరకామణికి సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే సీజ్ చేసి, తమ ముందు హాజరుపరచాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం, తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది.

# సీఆర్డీఏ భవనం ప్రారంభం...

- మొదటి పేజి తరువాయి

సీఆర్డీఏ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి, ప్రతి అంతస్తునూ స్వయంగా పరిశీలించారు. ఏయే విభాగాలను ఎక్కడ ఏర్పాటు చేశారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో చర్చించారు. నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు సీఎంకు వివరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, “ప్రస్తుతం వర్షాల వల్ల పనులకు కొంత ఆటంకం కలిగినా, వర్షాకాలం ముగిసిన వెంటనే పనులు పరుగులు పెట్టాలి. అవసరమైతే అదనపు వర్క్ ఫోర్స్, మిషనరీని రంగంలోకి దించండి. ఆర్థికపరమైన ఇబ్బందులు ఏవీ లేవు. ఈ విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆర్థిక శాఖకు కూడా స్పష్టమైన ఆదేశాలు ఇస్తాను” అని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాస్ తో పాటు పురపాలక శాఖ, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో గూగుల్ ఏఐ హబ్... నేడు ఢిల్లీలో చారిత్రాత్మక ఒప్పందం

- మొదటి పేజి తరువాయి

‘గూగుల్ ఏఐ హబ్’ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో ఒకటిగా నిలవబోతున్న ఈ మెగా ప్రాజెక్టుకు సంబంధించి మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ సంస్థ ప్రతినిధుల మధ్య కీలక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) జరగనుంది. ఈ ఒప్పందంతో విశాఖపట్నం దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు (%ూ×%) నగరంగా రూపాంతరం చెందనుంది.ఢిల్లీలోని మాన్‌సింగ్ హోటల్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఈ ఒప్పందంపై సంతకాలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఈ చారిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత ఆవిష్కరణలలో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.గత ఏడాది అక్టోబర్ 31న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టుకు బీజం పడింది. శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలలో ఏపీలో ప్రపంచస్థాయి ఏఐ ఎకోసిస్టమ్ ఏర్పాటుపై ప్రతిపాదన చేశారు. ఆ తర్వాత పలు దఫాలుగా జరిగిన చర్చలు ఫలించి, ఈ భారీ ప్రాజెక్టు కార్యరూపం దాల్చింది. ఈ ఒప్పందంలో భాగంగా విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌ను గూగుల్ నిర్మించనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. అత్యాధునిక ఏఐ మౌలిక సదుపాయాలు, భారీ ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట ఏర్పాటు చేసి విశాఖను దేశ ఏఐ రాజధానిగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

రాష్ట్ర ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది. 2028–2032 మధ్య కాలంలో ఏటా సగటున రూ.10,518 కోట్లను రాష్ట్ర జీఎస్‌డీపీకి చేర్చనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా. అంతేకాకుండా, గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా ఏటా రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరనుంది. మొత్తం ఐదేళ్లలో దాదాపు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకుంటుందని

భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం లభించింది. ప్రాజెక్టును వేగంగా పట్టాలెక్కించేందుకు సింగిల్ విండో క్లియరెన్స్, పునరుత్పాదక ఇంధన వనరులు, ప్లగ్–అండ్–ప్లే సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ చారిత్రాత్మక పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్, కృత్రిమ మేధస్సు ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచేందుకు మార్గం సుగమం అవుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# భూటాన్ నష్టపరిహారం చెల్లించాలి మమతా బెనర్జీ డిమాండ్

- మొదటి పేజి తరువాయి

ఆ దేశమే బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. జల్‌పాయిగుడీ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆమె, సహాయక చర్యలను సమీక్షించిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు.

వరద బాధితులకు అవసరమైన అన్ని సహాయక, పునరావాస కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా చూసుకుంటోందని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదని ఆమె ఆరోపించారు. భారత్, భూటాన్ మధ్య ఒక ఉమ్మడి నదీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అందులో పశ్చిమ బెంగాల్‌ను కూడా భాగస్వామిని చేయాలని తాము చాలా కాలంగా కోరుతున్నామని గుర్తుచేశారు. తమ ఒత్తిడి ఫలితంగానే ఈ నెల 16న కేంద్ర ప్రభుత్వం ఒక సమావేశానికి ఏర్పాట్లు చేసిందని, దీనికి రాష్ట్ర అధికారులు హాజరవుతారని తెలిపారు.

ఇటీవల డార్జిలింగ్, జల్‌పాయిగుడీ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర విధ్వంసం జరిగింది. ఈ ప్రకృతి వైపరీత్యాల కారణంగా సుమారు 32 మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. పొరుగున ఉన్న నేపాల్, భూటాన్‌లలోనూ భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం ఇది రెండోసారి.

# నకిలీ మద్యం కేసులో కీలక మలుపు...

- మొదటి పేజి తరువాయి

దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై నేడు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో వెలుగుచూసిన కల్తీ మద్యం ఘటనపై ఈ బృందం లోతుగా విచారణ చేపట్టనుంది.ఈ ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్‌ను చీఫ్‌గా నియమించారు. సిట్ సభ్యులుగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, సీఐడీ ఎస్పీ కె. చక్రవర్తి, టెక్నికల్ సర్వీసెస్ ఎస్పీ మల్లికా గార్గ్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటికే ములకలచెరువు, భవానీపురం ఎక్సైజ్ పోలీసులు ఈ కేసుపై ప్రాథమిక దర్యాప్తు నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. తదుపరి విచారణను సిట్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. నకిలీ మద్యం అక్రమ తయారీ, సరఫరా, పంపిణీ నెట్‌వర్క్‌పై సమగ్రంగా దర్యాప్తు చేసి మూలాలను వెలికితీయాలని స్పష్టం చేసింది. దర్యాప్తు పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాలని సిట్‌ను ఆదేశించింది.

# రాహుల్ గాంధీ ‘ఓటు చోరీ’ వ్యాఖ్యలు... సిట్ విచారణ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) కొట్టివేసింది.ఇటీవల రాహుల్ గాంధీ ‘ఓటర్ అధికార్ యాత్ర’లో మాట్లాడుతూ బీజేపీ, కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు. ‘ఓటు చోర్ – గద్దీ ఛోడ్’ అనే నినాదంతో, కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతోనే అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో బీజేపీ, ఈసీ కలిసి ఓట్లు దొంగిలించాయని, త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో కూడా ఇదే పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తారని అన్నారు. “కొందరు పారిశ్రామికవేత్తల కోసం ప్రజల ఓటు హక్కును దొంగిలించాలని చూస్తున్నారు. బీహార్‌లో ఒక్క ఓటు కూడా చోరీకి గురికాకుండా చూస్తాం” అని రాహుల్ వ్యాఖ్యానించారు.రాహుల్ చేసిన ఈ ఆరోపణలపై సిట్ విచారణ జరపాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాను ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ వాదనలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదు. “ఇలాంటి రాజకీయ అంశాల కోసం కోర్టులను వేదికగా

మార్చవద్దు. మీకు ఏవైనా అభ్యం తరాలు ఉంటే, ఎన్నికల సంఘం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించండి” అని పిటిషనర్‌కు స్పష్టంగా సూచించింది. కాగా, రాహుల్ చేసిన ఆరోపణలను బీజేపీ నేతలు, ఎన్నికల సంఘం అధికారులు అప్పుడే తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే.

## జోగి రమేష్ చెప్తేనే చేశా.!

- మొదటి పేజి తరువాయి

జోగి రమేశ్ తనను మోసం చేశారని జనార్ధన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. “ఆఫ్రికా నుంచి రావొద్దని, బెయిల్ తానే ఇప్పిస్తానని నమ్మబలికారు. కానీ చివరకు హ్యాండ్ ఇచ్చి, ఈ కేసుతో ఏమాత్రం సంబంధం లేని నా సోదరుడిని కూడా ఇరికించారు. చిన్నప్పటి నుంచి పరిచయం ఉన్నప్పటికీ నన్ను మోసం చేయడంతోనే బయటకు వచ్చి నిజాలు చెబుతున్నాను” అని జనార్ధన్ రావు వీడియోలో పేర్కొన్నారు. ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. జనార్ధన్ రావు వెల్లడించిన వివరాలు ప్రస్తుతం ఏపీలో సంచలనంగా మారాయి. దీనిపై జోగి రమేశ్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## ఐపీఎస్ సంజయ్‌కు ఏసీబీ కోర్టులో నిరాశ.. బెయిల్ పిటిషన్ కొట్టివేత

- మొదటి పేజి తరువాయి

న్యాయస్థానం తోసిపుచ్చింది.అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీ), సీఐడీ అదనపు డీజీగా సంజయ్ కుమార్ పనిచేసిన కాలంలో సుమారు రూ.1.5 కోట్ల ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టినట్లు విజిలెన్స్ విభాగం తన నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగానే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయనపై కేసు నమోదు చేసి, గతంలో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో బెయిల్ కోసం ఆయన కోర్టును ఆశ్రయించారు. అయితే, ఏసీబీ తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు, బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది. తాజాగా బెయిల్ పిటిషన్ కూడా తిరస్కరణకు గురికావడంతో, సంజయ్ కుమార్ మరికొంత కాలం జైల్లోనే ఉండాల్సి ఉంటుంది.

## ప్రపంచానికి మరింతమంది ట్రంప్‌లు కావాలి

- మొదటి పేజి తరువాయి

వచ్చే సంవత్సరం నోబెల్ శాంతి బహుమతికి ఆయన పేరును ప్రతిపాదిస్తామని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. ట్రంప్ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. ఆ దేశ ప్రధాని నెతన్యాహుతో కలిసి జెరూసలెంలోని చట్టసభకు వెళ్లారు. ఇజ్రాయెల్ ప్రజాప్రతినిధులు ట్రంప్‌కు ఘన స్వాగతం పలికారు. కాల్పుల ఒప్పందం చేసినందుకు గాను లేచి నిలబడి రెండున్నర నిమిషాల పాటు చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా స్పీకర్ ఒహనా మాట్లాడుతూ, బందీల విడుదలకు ట్రంప్ కృషి చేశారని కొనియాడారు. యూదు ప్రజలు ఆయనను వేల సంవత్సరాలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. ప్రపంచంలో శాంతిస్థాపన కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్ కంటే అర్హులు ప్రపంచంలో ఎవరూ లేరని అన్నారు.ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ, యుద్ధం ముగిసేలా గాజా ఒప్పందం చేసినందుకు ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ట్రంప్ తప్పకుండా నోబెల్ బహుమతి సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా, అంతకుముందు ట్రంప్, నెతన్యాహు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బంగారు పావురాన్ని ట్రంప్‌కు కానుకగా ఇచ్చారు.

## ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన చేపట్టారు. ఈ క్రమంలో నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, టెక్ దిగ్గజం గూగుల్ విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని, ఇందుకుగాను రూ. 86,000 కోట్లకు పైగా భారీ పెట్టుబడి పెట్టనుందని ప్రధానికి వివరించారు.

ఈ చారిత్రాత్మక పెట్టుబడికి సంబంధించి మంగళవారం ఢిల్లీలోనే గూగుల్ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకోనుందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి ప్రధానికి వివరించారు.

**అమరావతి, పోలవరంపై ప్రత్యేక దృష్టి**

రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని, సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవం గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ వంటి సంస్థల నుంచి సుమారు రూ. 15–20 వేల కోట్ల నిధులు రానున్నాయని, దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా తోడ్పాటు అందించాలని కోరారు. అదేవిధంగా, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను, గత ఐదేళ్లలో జరిగిన జాప్యాన్ని అధిగమించేందుకు అనుసరిస్తున్న వ్యూహాలను ప్రధానికి సమగ్రంగా నివేదించారు.

**కీలక కార్యక్రమాలకు ప్రధానికి ఆహ్వానం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు ముఖ్యమైన కార్యక్రమాలకు ప్రధాని మోదీని ఆహ్వానించారు. అక్టోబర్ 16న కర్నూలులో జరగనున్న జీఎస్టీ 2.0 రోడ్‌షోకు, అలాగే నవంబర్‌లో విశాఖపట్నంలో నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సును ప్రారంభించేందుకు రావాలని కోరారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లకు హబ్‌గా మార్చి, దేశంలోనే నంబర్ వన్ జీడీపీ సాధించే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు కేంద్రం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానితో భేటీ అనంతరం ముఖ్యమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలతో కూడా చర్చలు జరిపే అవకాశం ఉంది.

# గూగుల్ రాకతో టెక్ హబ్ గా విశాఖ.



- చంద్రబాబు నాయుడు దూరదృష్టి ఫలితమే ఇందుకు నిదర్శనం.
- కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యం.
- రాష్ట్రం డిజిటల్ టెక్ రంగానికి కేంద్రంగా మారనుంది.
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇదొక చరిత్రాత్మక మైలురాయి.

**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్,13.పెన్ పవర్.**ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజం గూగుల్ రాకతో విశాఖ టెక్ హబ్ గా మరనుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %ం% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు.ఈ సందర్భంగా సోమవారం నాడు ఆమె మీడియాతో మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇదొక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందని.పరిశ్రమ ల ప్రోత్సాహానికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్రానికి గ్లోబల్ కంపెనీలను తీసుకురావడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి ఫలితమే ఇందుకు నిదర్శనం అన్నారు.హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ రాకతో ఐటీ రంగం విప్లవాత్మక మార్పు సాధించినట్లే విశాఖలో గూగుల్ రాకతో రాష్ట్రం డిజిటల్ టెక్ రంగానికి కేంద్రంగా మారనుంది.87 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను గూగుల్ నిర్మించనుంది.ఇది రాష్ట్ర ప్రతిష్టను పెంచి వేలాదిమంది యువతకు ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం రూపొందించిన అత్యుత్తమ పాలసీలు,సింగిల్ విండో క్లియరెన్స్,పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం వంటి చర్యలు వల్లే గూగుల్,టిసిఎస్,ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి అడుగుపెడుతున్నాయని. గత ప్రభుత్వం ఐదేళ్లలో సాధించలేనంత పెట్టుబడులు,కూటమి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే అధిగమించడం రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ సమర్థ నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ యువతకు ఐటీ రంగంలో ఐదు లక్షలు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం,మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారని అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రభుత్వం అన్ని ప్రాంతాలకు ఒక ప్రత్యేక పారిశ్రామిక గుర్తింపు ఇస్తుంది.అలాగే అమరావతిలో క్వాంటం వ్యాలీ,విశాఖలో ఏఐ,టెక్ హబ్,తిరుపతిలో ఎలక్ట్రానిక్ సబ్,ఇవన్నీ ఏపీ అభివృద్ధికి నాంది పలకనున్నాయని ఆమె తెలిపారు.

# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా





## ప్రజా సమస్యలపై కలెక్టర్ స్వయంగా ఫోన్లో మాట్లాడనున్నాడు

# 271 వినతులు, వేగవంతమైన పరిష్కారంపై కలెక్టర్ దృష్టి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 13:** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిం చిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక -పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో ప్రజల నుండి వచ్చే అర్జీలను పునరావృతం కాని విధంగా శాశ్వత పరిష్కారం చూపించాలని కలెక్టర్ సూచించారు. అర్జీలు మళ్లీ మళ్లీ రావడం అంటే సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, ఇకపై అటువంటి పరిస్థితులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.

ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు. కలెక్టర్ వాటిని పరిశీలించి సంబంధిత శాఖాధికారులకు వెంట నే ఎండార్స్ చేసి, నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జీవీఎంసీ అదనపు కమిషనర్ వర్మ తదితర అధికారులు ప్రజల వినతులు స్వీకరించారు.

కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కా ర కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీదారుడు పూర్తిగా సంతృప్తి చెందేలా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారుడి సమస్య పూర్వా పరాలు తెలుసుకుని సరైన నిర్ణయం తీసుకుం టేనే పునరావృతం ఉండదు, అని ఆయన స్పష్టం చేశారు.ప్రజా ఫిర్యాదుల వేదిక ప్రారం భానికి ముందు జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్, రాష్ట్ర ప్రభు త్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సీఎంఓ మరియు డిప్యూ టీ సీఎంఓ కార్యాలయాల నుండి వచ్చే అర్జీలకు వేగంగా, శాశ్వత పరిష్కారం చూపాలి," అని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ఎక్కువగా రెవెన్యూ, ల్యాండ్ సర్వే, పోలీస్, జీవీఎంసీ శాఖలకు సంబంధించిన అర్జీలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. అర్జీలు పునరావృతం అయితే సంబంధిత శాఖాధికారు లే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

సోమవారం నుండి శనివారం వరకు పరిష్కరిం చిన అర్జీల వివరాలను సమీక్షించి, అర్జీదారు లతో నేను స్వయంగా ఫోన్‌లో మాట్లాడుతా ను,అని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీదారుల నుంచి స్పష్టమైన సమాచారాన్ని సేకరించి, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పరిష్కారం చూపా లని ఆయన సూచించారు.

సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 271 వినతులు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు 82, పోలీసు శాఖకు 15, జీవీఎంసీకి 86, ఇతర విభాగాలకు 88 అర్జీలు వచ్చాయి.

విభిన్న శాఖల జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల వినతులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

## విశాఖలో అక్రమ బియ్యం రవాణా నియంత్రణకు

# మూడు అంతర్గత చెక్‌పోస్ట్‌లు, రాపిడ్ కిట్లతో తనిఖీ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 13 :**విశాఖపట్నం పోర్ట్ ప్రాంతంలో బియ్యం రవాణా క్రమాన్ని పటిష్టంగా నియంత్రించేందుకు రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మూడు అంతర్గత చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేశారు. గాజువాక గేట్, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్., మరియు బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. వద్ద ఈ చెక్‌పోస్ట్‌లు 24 గంటల మూడు షిఫ్టుల్లో పనిచేస్తాయి. మొత్తం 33 మంది సిబ్బంది ఈ విధానం అమలులో ఉన్నారు.

మంత్రి మీడియాతో మాట్లాడుతూ, ఈ చర్యల ద్వారా ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ ద్వారా అందించే నాణ్యమైన పోర్టిఫైడ్ బియ్యం అక్ర మంగా వ్యాపారంలో చేరకుండా చేయడం లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే 700 మొబైల్ రాపిడ్ కిట్లు అందుబాటులోకి తీసుకువచ్చా రు. ఈ కిట్లలో ఉన్న రసాయనాల ద్వారా బియ్యం పోర్టిఫైడ్ కాదని తక్షణం గుర్తించవచ్చు ని, సీజ్ చేసేందుకు సులభమని మంత్రి పేర్కొన్నారు.వీటిలో పోటాషియం థయోసైనైట్ మరియు హైడ్రోక్లోరిక్ యాసిడ్ ఉంటా యి. సరైన పోర్టిఫైడ్ బియ్యం మీద ఈ ద్రావణా లు ఎరుపు రంగుకు మారతాయి, కానీ అక్రమ బియ్యంలో రంగు మారదు. గతంలో ల్యాబ్ ద్వారా పరీక్షలు చేయించాల్సి రావడంతో సమయం ఎక్కువగా వెళ్తుందనే సమస్యను ఈ రాపిడ్ కిట్లు పరిష్కరిస్తాయి.

మంత్రి, అక్రమాలకు ఏ విధంగానూ అనుమతించరాదని, పటిష్టంగా నియంత్రణ అమలు చేయబోమని, ఇప్పటికే కాకినాడలో విజయవంతంగా అమలు చేసిన విధానం విశాఖలో కూడా కొనసాగుతుందని అన్నారు.

రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మంది క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు పొందారని, వీరి 89% మంది దీన్ని ఉపయోగించి రైస్ అందు కుంటున్నారని మంత్రి తెలిపారు. వినియోగదారులు సమస్యలను ఎదుర్కొన్నా, 1967 టోల్-ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.

కమిషనర్ సౌరబ్ గౌర్ రాపిడ్ కిట్ల ద్వారా పిడి ఎఫ్ బియ్యం గుర్తించే విధానం వివరించా రు. ఆయన పేర్కొన్నట్లుగా, పోర్టిఫైడ్ రైస్ ప్రతి 100 కేజీల బియ్యంలో మల్టీవిటమిన్ మిక్స్ మరి యు ఐరన్ కలపబడుతుందని, ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు ఎక్కువగానే ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ ఎండి మన్జీర్ జిలాని, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, పౌరసరఫరాల డిఎం శ్రీలత, జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సమాచార

# శాఖ కొత్త సంచాలకుడిగా

### కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 13 :**ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖకు కొత్త సంచాలకుడిగా కె.ఎస్. విశ్వనాథన్, ఐఏఎస్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఉదయం 8.45 గంటలకు విజయవాడలోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్‌లో గల శాఖ రాష్ట్ర కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.ఇదివరకు ఈ పదవిలో ఉన్న హిమాన్షు శుక్లాను ప్రభుత్వం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేయగా, కొంతకాలం పాటు ప్రఖర్ జైన్కి అదనపు బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే. తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి, విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్‌గా పనిచే స్తున్న కె.ఎస్. విశ్వనాథన్‌ను సమాచార శాఖ సంచాలకుడిగా నియమించింది.

విశ్వనాథన్ గతంలో అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్‌గా,నరసాపురం సబ్ కలెక్టర్‌గా, అలాగే ప్రకాశం, విశాఖపట్నం జిల్లాల్లో జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన శాఖ ఉన్నతా ధికారులు, అధికారులు, సిబ్బందిని కలుసుకుని శాఖ పనితీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా శాఖ సీనియర్ అధికారులు మరియు సిబ్బంది కొత్త సంచాలకుడిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## బెర్రీబోరర్ నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ దినేష్ కుమార్ కఠిన ఆదేశాలు

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 13:**

కాఫీ తోటలకు పెనుముప్పుగా మారిన 'బెర్రీ బోరర్' పురుగు వ్యాప్తిని అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రెడ్ జోన్, కంటామినెంట్ జోన్, బఫర్ జోన్లలో ఈ పురుగును నియంత్రించకపోతే మొత్తం కాఫీ ప్రాంతం నాశనమవుతుందని ఆయన హెచ్చరించారు.

?సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటీడీఏ, కాఫీ బోర్డు అధికారులు, ఎఫ్పీఓలు (%ఫీూం%), ఎన్జీఓలు (%చీ+ూం%) మరియు కాఫీ క్షేత్ర స్థాయి సిబ్బందితో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.?

**మూడేళ్లు కంటామినెంట్ జోన్ పరిరక్షణ తప్పనిసరి**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బెర్రీ బోరర్ నివారణకు వెంటనే చర్యలు తీసుకున్నామని, అయితే సోకిన ప్రాంతమంతా మూడు సంవత్సరాల పాటు జాగ్రత్తగా పరిరక్షణ చేయాలని సూచించారు. సోకిన ప్రాంతాలలో ప్రామాణిక కార్యాచరణ విధానం (%ూూ%) ను తప్పనిసరిగా పాటించాలన్నారు. కిందపడిన కాఫీ కాయలకు గ్లీనింగ్ ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**రవాణాపై కఠిన నిషేధం**

పురుగు సోకిన ప్రాంతాల నుండి కాఫీ పిక్కలు లేదా టార్పాలిన్, గోనె సంచులను ఇతర ప్రాంతాలకు తరలించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా, సోకని ప్రాంతాల నుంచి కూడా సోకిన ప్రాంతంలోకి వీటిని తీసుకురావడానికి వీల్లేదని ఆదేశించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించి ఎటువంటి అవకతవకలు జరిగినా, దానికి కారణమైన ఎఫ్పీఓలు, ఎన్జీఓలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ?కంటామినేట్ జోన్‌లో ఉన్న రైతుల జాబితాను తక్షణమే తయారు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, పురుగు సోకిన ప్రాంతంలోనే కాఫీ పల్పింగ్ జరిగేటట్లు చర్యలు చేపట్టాలన్నారు.



**రైతులకు అవగాహన, నాణ్యత పెంపు లక్ష్యం**

బెర్రీ బోరర్ వ్యాప్తిని నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. మాన్యువల్ పల్పర్స్‌ను మోటార్ పల్పర్స్‌గా మార్చడానికి చర్యలు చేపడతామన్నారు. ప్రతి పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి, కాఫీ బోర్డు సిబ్బంది, ఎన్జీఓలు, ఎఫ్పీఓల సమన్వయంతో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.?ఈ ఏడాది కాఫీ నాణ్యత (క్వాలిటీ) పెంపునకు ఐటీడీఏ ద్వారా గ్రేడింగ్‌ను బట్టి 'వేరియబుల్ ధర' ను నిర్ధారించి చెల్లిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఏపీఓ పీటీజీఎం వెంకటేశ్వర్లు, కాఫీ బోర్డు ఉపసంచాలకులు హెచ్ ఆర్ మురళీధరా, సీనియర్ లైసెన్ ఆఫీసర్ ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో మెగా దానం..

- రెడ్ క్రాస్ సొసైటీ మరియు
- పార్టీలకు అతీతంగా పాల్గొన్న నాయకులు
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన
- అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్.



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 13** హుకుంపేట గిరిజన విలేకరి సేవా సంఘం ఆధ్వర్యంలో. మెగా రక్తదానం కార్యక్రమం నిర్వహించారు.
హుకుంపేట మండలంలో ఎంతోమంది గిరిజన కుటుంబాలు అనేక రోగాలు భారిన పడుతూ మరణిస్తున్నారు.
దానికి కారణం ఏదైనా ప్రత్యేకించి రక్తం లేక వందశాతం దుర్మరణం చెందుతున్నారనే చెపొచ్చు.
ఇలాంటి విషయాలు అనుక్షణం కొనసాగుతున్న అనేక తీరును చూసి చలించిపోయిన విలేకరులు సాటి గిరిజన ప్రాంత గిరిజన వ్యక్తులుగా, విలేకరులుగా కొనసాగుతునందున సమాజానికి తమ వంతు భాధ్యతగా ఈ మెగా రక్త దానశిభిరం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహింము అని అన్నారు
ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ ట్రైన్ ని కలెక్టర్ సాహిత్ ఈ కార్యక్రమంలో భాగస్వాలు అయ్యారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి సంఘ ప్రతినిధులు ఏర్పాటుచేసిన విధానాన్ని పరిశీలించి ఇలాంటి దృఢ సంకల్పంతో ముున్ముందు ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి గిరిజన ప్రాంతంలో గిరిజన ప్రజలకు అండగా నిలవాలని తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు ముందుంటామని మీడియా సమావేశంలో తెలిపారు.
అనంతరం టిబి, క్షయ బారిన పడిన కొంతమంది రోగులకు గుర్తించి విలేకరులు ఏర్పాటు చేసిన ఆహారం, బట్టలను రోగులకు అసిస్టెంట్ కలెక్టర్ చేతులతో అందించి ఉదారత చాటుకున్నారు.
మరియు హుకుంపేట పరిధిలో మఠం గ్రామంలో అనాథ ఆశ్రమం లో ఉన్న 100 మంది విద్యార్థులకు ఫ్లాస్కోలు పంపిణీ చేసినట్టు ఆ సంఘ అధ్యక్షుడు ఆనంద్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్ సన్యాసిరావు. హుకుంపేట సి ఐ సన్యాసినాయుడు మరియు ఎస్ ఐ ఏ సూర్యనారాయణ మరియు హుకుంపేట మండల విలేకరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని లెక్కచేయకుండా 8వ రోజు రిలే నిరాహారదీక్ష కొనసాగిస్తున్న కాఫీ తోటల రైతులు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలసలో జాతీయ రహదారి నిర్మాణం పేరుతో తమ తోటల భూములను కోల్పోతున్న కాఫీ రైతులు ఎనిమిదో రోజు కూడా రిలే నిరాహారదీక్షను కొనసాగిస్తున్నారు. ఆదివాసీ గిరిజనులైన ఈ రైతులు, పెదవలస – చాపరతిపాలెం గ్రామాల నుంచి దీక్షలో పాల్గొంటున్నారు. భారీ వర్షం కురుస్తున్నా కూడా రైతులు దీక్షను ఆపకుండా, శాంతియుతంగా తమ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్ఓఎఫ్ఆర్ హక్కు ఉన్న భూముల్లో ఉన్న కాఫీ తోటలు నశించిపోతున్నాయని, తమ జీవనాధారం కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం ఇప్పటికీ వారి సమస్యపై గమనించకపోవడాన్ని రైతులు తీవ్రంగా విమర్శించారు. "వర్షాన్ని కూడా లెక్కచేయకుండా దీక్ష కొనసాగిస్తున్నాం. మా తోటల్ని, మా హక్కులను కాపాడుకునేందుకు చివరి వరకు పోరాడతాం. ప్రభుత్వం మా బాధను గుర్తించి తక్షణమే స్పందించాలని కోరుతున్నాం," అని దీక్షలో పాల్గొన్న ఓ మహిళా రైతు పేర్కొన్నారు.రైతులు తమ శాంతియుత పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నా, సంబంధిత అధికారుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన హామీ రాకపోవడం రైతుల్లో ఆందోళనకు గురిచేస్తోంది.తమ సమస్యను అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు గమనించి తగిన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## దేవరాజు సింహాచలం పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎంవిఆర్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన దేవరాజు సింహాచలం (మాజీ సర్పంచ్ దేవరాజు పద్మ యొక్క మామ) ఆకస్మికంగా మృతిచెందిన విషయం తెలుసుకున్న పాడేరు శాసన సభ్యులు మరియు అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మరణించిన వారి నివాసానికి చేరుకుని, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, మాజీ జడ్పీటీసీ సభ్యులు మచ్చల మత్యరాజు, మండల ప్రధాన కార్యదర్శి పాంగి చంద్ర రావు,ఆర్టీఐ విభాగం అధ్యక్షులు సోబోయి రామూర్తి, మండల కార్యదర్శి దేవరాజు ఉదయ్ భాస్కర్, దేవరపల్లి పంచాయితీ వైసీపీ అధ్యక్షులు కుమ్మరి రామలింగం, పసుపు లేటి సోమేశ్, గడుతూరి అప్పారావు, లకే రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రింతాడ రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులకు అవగాహన సమావేశం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 13**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశాన్ని మండల వ్యవసాయ అధికారి గిరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిబాబు పలు ముఖ్యమైన అంశాలపై సహాయకులను మార్గనిర్దేశనం చేశారు. ముఖ్యంగా ఈ–పంట నమోదు విధానం,ఎరువుల సరఫరా పరిస్థితి,చోడి ప్రొక్యూర్మెంట్ ప్రక్రియ,వరి పంటలో చీడపీడల నివారణ చర్యలు అంశాలపై సమగ్రంగా వివరించారు.వరి పంటలో ఇటీవలి రోజులుగా అగ్గితెగులు అక్కడక్కడా కనిపిస్తున్నట్టు గుర్తించామన్నారు. రైతులు ట్రైసైక్లోజోల్ అనే ఔషధాన్ని సకాలంలో పిచికారీ చేయాలని సూచించారు. అలాగే, పాముపొడి తెగులు నివారణకు హెక్షకొనజోల్ మందును ఉపయోగించవలసిందిగా తెలిపారు.ఈ సమావేశం ద్వారా గ్రామస్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు ప్రస్తుత సీజన్‌కు అవసరమైన సాంకేతిక సమాచారం అందించబడింది. రైతులకు తక్షణమే ఈ విషయాలను తెలియజేసి పంటలను రక్షించే చర్యలు తీసుకోవాలని గిరిబాబు సూచించారు.

## 16న సర్వసభ్య సమావేశం - ఎంపీడీవో



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 13.**ముంచంగిపుట్టు మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము ఈనెల 16వ తేదీన ఉదయం 11 గంటల నుండి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మారావు తెలిపారు. మండలంలో గల అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో సమావేశానికి హాజరు కావాలన్నారు. ప్రజా ప్రతినిధులు హాజర అవ్వాలని ఆయన తెలిపారు.

## విద్యార్థులకు డ్రగ్స్ పై వచ్చే అనర్థాలపై అవగాహన...!

### విద్యార్థులకు కొయ్యూరు సీఐ శ్రీనివాస్ హితబోధ



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్: 13** : పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని విద్యార్థులకు డ్రగ్స్ పై వచ్చే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలుర (2) లో విద్యార్థులకు డ్రగ్స్ పై వచ్చే అనర్థాలు కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా కొయ్యూరు సీఐ శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థి ఈ దశలో చెడు మార్గాలకు వెళ్లకుండా ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసిస్తే తనను తాను తీర్చిదిద్దికోవడంతో పాటు దేశ అభివృద్ధిలో కూడా ప్రముఖ పాత్ర పోషిస్తాడు , విద్యార్థి గంజాయి అనే మహమ్మారిని తీసుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం ఎన్ డి పి ఎస్ చట్టాలపై అవగాహన కల్పించారు, గంజాయ్ సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారం ఉన్న 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు, వాట్సాప్ నెంబర్ 89 77 78 1972 కు సమాచారం ఇస్తే గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ చేయించి డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేయించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఈగల్ టీం ఇన్స్పెక్టర్ ఎస్ నారాయణ రావు, మంప ఎస్సై శంకర్ రావు, పాఠశాల హెచ్ఎం బాలమురళీకృష్ణ, పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం ప్రాణాలు తీస్తోంది

### సీబీఐ విచారణకు డిమాండ్ చేసిన వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 13 :** రాష్ట్రంలో కల్తీ మద్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్న ఘటనలపై మాజీ ఎమ్మెల్యే, వైఎస్ ఆర్‌సీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం జగదాంబ జంక్షన్ వద్ద వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టి, కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ విషాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.
వాసుపల్లి మాట్లాడుతూ, మద్యంలో మిథనాల్ 7 శాతం వరకు కలిపి, ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారు. దీనివల్ల మందుబాబుల్లో చూపు పోవడం, ఊపిరితిత్తులు దెబ్బతినడం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. "కూటమి ప్రభుత్వం నిజంగా నిర్దోషి అయితే, కల్తీ మద్యం కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.పవన్ కళ్యాణ్‌పై కూడా వాసుపల్లి విమర్శలు గుప్పించారు. "ప్రతి పనికీ వంద రోజులు సమయం కావాలని చెబు తున్న పవన్ కళ్యాణ్, మిథనాల్ మద్యం వల్ల చనిపోతున్న యువకుల ప్రాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మందు బాబుల్లో పవన్ అభిమానులు కూడా ఉన్నారు. వందేళ్లు బత కాల్సిన యువకులు 20,25 ఏళ్లకే చనిపోతు న్నారు అని ఆయన విచారం వ్యక్తం చేశారు.
ఇంకా మాట్లాడుతూ, గత వైఎస్ఆర్‌సీపీ ప్రభు త్వ కాలంలో 40 వేల బెల్ట్ షాపులను మూసివే శామని, ఆ నిర్ణయం వల్ల మద్యం నియంత్రణలో ఉందని గుర్తుచేశారు. కానీ కూటమి ప్రభుత్వం రావడంతో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పెరిగి పోయాయి. ఎమ్మెల్యేలు ఒక్కో బెల్ట్ షాప్ కోసం ?9 లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మద్యం మత్తులో హత్యలు, అత్యాచారాలు పె రిగిపోయాయి.బాధిత కుటుంబాలకు ఎవరూ ది క్కుకావడం లేదు అని వాసుపల్లి మండిపడ్డారు.
ఈ నిరసనలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షు లు, అనుబంధ సంఘాల నాయకులు, వైఎస్ఆ ర్‌సీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ లో ఎంపిక అయిన ఉపాధ్యాయులు జాయిన్...!



### జాయినింగ్ రిపోర్ట్స్ అందించిన ఎంఈఓ రాంబాబు

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ :13:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీలో ఉపాధ్యాయులు సెలెక్ట్ అయిన వారు విధుల్లో చేరారు. సోమవారం ఈ సందర్భంగా ఎంఈఓ రాంబాబు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎంపీపీ ఎస్ –12, ట్రైబల్ వెల్ఫేర్ –12 మంది ఉపాధ్యాయులు జాయిన్ అయినట్లు ఆయన తెలిపారు. ఈ 24 మందికి జాయినింగ్ రిపోర్టు అందజేసి విధుల్లో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఆయన కోరారు.

## తూర్పు కాపు సేవసంఘం ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు.

### ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



**గాజువాక పెన్ పవర్ అక్టోబర్ 13**
జివియంసి 87వ వార్డ్ పరిధిలో తూర్పు కాపు సేవసంఘం వారితో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఎర్పాటు చేశారు.ఈ సందర్బంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో. దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించరని అన్నారు.కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రగడ దానయ్య, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, జీవి రమణ, సుందర్ సునీల్, గ్రామ ప్రజలు,90 ప్లస్ అసోసియేషన్ సభ్యులు శివ ప్రసాద్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో విధుల్లోకి 46 మంది నూతన ఉపాధ్యాయులు- మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 13.** ముంచంగిపుట్టు మండలంలో మెగా డీఎస్సీ ద్వారా వచ్చిన 46 మంది ఉపాధ్యాయులు సోమవారం నూతనముగా విధుల్లోకి చేరినట్లు మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, గిరిజన ప్రాథమిక పాఠశాలలో 46 మంది ఉపాధ్యాయులు నూతనంగా విధుల్లోకి చేరారన్నారు. దీంతో మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు లేని పాఠశాలలో ఖాళీ ఉన్న పోస్టులు అన్ని భర్తీ అయ్యాయి అన్నారు. నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించినట్లు ఎంఈఓ తెలిపారు.

# మారుమూల పివిటిజి గ్రామాలపై చిన్న చూపు తగదు..



- రాష్ట్రపతికి చెప్పుకొన్నా రహదారికి నోచుకోని పివిటిజి గిరిజనులు
- అధికార్లు, గుత్తేదారు కుమ్మక్కై అర్ధంతరంగా వదిలేసిన రహదారి పనులు
- పనసబంధ కిన్నెర్లోవ గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేయాలి.
- శ్రమదానం చేసిన వారికి ఎన్నర్జీఎస్ పనిల్లో గుర్తించి కూలి చెల్లించాలి.
- ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 13 :అల్లూరి జిల్లా హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ పనసబంధ కిన్నెర్లోవ పివిటిజి గిరిజన గ్రామస్తులు గత మూడు నెలలుగా శ్రమదానంతో చేపడుతున్న రహదారి నిర్మాణ పనులను ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తాపుల క్రిష్ణరావు పాంగి సోమన్న పరిశీలించారు.రహదారి సమస్యపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర వివక్షత చూపిస్తున్నారు.

ఐటిడిఎ నిధులతో నైనా రహదార్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా అక్కడ పిఓ, ఇంజనీరింగ్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నరన్నారూ.

అధికారులు, ప్రజాప్రతినిధులు అలసత్వం తోటే ఆదివాసులకు డోలి మోతలు తప్పలేదన్నారు.

రాష్ట్రపతికి చెప్పుకొన్నా మెరుగైనా రహదారి సౌకర్యానికి ఆదివాసులు నోచుకోకపోవడం దురదృష్టకరం అన్నారు.

డోలీ మోతల రహిత ఆదివాసి ప్రాంతం మా లక్ష్యం అని ప్రకటించుకొన్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆదిశగా ప్రయత్నిస్తున్న దాఖలాలు ఎక్కడ కనిపించ లేదు.చెప్పులు పంచి పెట్టీ రోడ్లు మరిచారు.

రహదారీ సౌకర్యం కోరి ప్రజలు,ప్రజా సంఘాల ఒత్తిడి మేరకు ఏదేని నిధులు మంజూరైతే గుత్తేదారులు, సంబంధిత అధికారులు,నాయకులు కమిషన్లు తీసుకొని నాణ్యత ప్రమాణాలను గాలికొదిలేస్తున్నారు.

గుత్తేదారులు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

అందులో భాగంగానే పనసబంధ కిన్నెర్లోవ గ్రామాలకు రహదారి నిర్మాణం కోసం 2017-18ప్రభుత్వంలో మంజూరైన నిధులు మొత్తం కాజేసరన్నారు,

తిరిగి అదే రహదారికి గత వైసీపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయోగా.దాంతో రహదారికి పడ్డ గోతులు పూడ్చి,కేవలం రెండు సిమెంట్ పైపులు డంపింగ్ చేసి,కొద్దిపాటి క్రషర్ బుగ్గి వేసి బిల్లులు మార్చుకొని నిర్మాణ పనులు అర్ధంతరంగా వదిలేసారు.దీంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రహదారి కోతకు గురై పూర్తిగా శిధిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.వీటిపై సమగ్ర దర్యాప్తు జరిపంచి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు

చేసేది లేక గ్రామస్తులు మూడు నెలలుగా స్వచ్ఛందంగా శ్రమదానం పనులు చేస్తుంటే ఆదిశగా అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గానీ కన్నెత్తి చూడకపోవడం దుర్మార్గం అని ధ్వజమెత్తారు.

స్థానిక ఎంపీపీ కూడా రాజబాబు దత్తత తీసుకున్న తీగలవలస పంచాయితీ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతుంటే ఆయన ఎక్కడ దాక్కొన్నారన్నారు.

తక్షణమే పీఎం జన్మన్. నిధులతో పనసబంధ కిన్నెర్లోవ పివిటిజి గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

రోడ్డు మరమత్తులు బాగంగా మూడు నెలల పాటు శ్రమదానం చేసిన వారికి ఎన్నర్జీఎస్ పనిల్లో గుర్తించి కూలి డబ్బులు చెల్లించాలన్నారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి వార్డు మెంబర్ సిదరి చందు, వంశీ సిదరి వచ్చు, కిల్లో జ్యోతి సుందరి చిట్టిబాబు,సూరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి పెద్దల అండదండలతోనే కల్తీ మద్యం

-మాజీ ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 13) :చిత్తూరు జిల్లా మొలకలచెరువు కల్తీ మద్యం వ్యవహారం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎక్సైజ్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నర్సీపట్నంలో మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టింది. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుండి ముఖ్య నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం గణేష్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం ఏరులై పారుతుందన్నారు. తాజాగా చిత్తూరు జిల్లా మొలకలపాడు లో వెలుగు చూసిన కల్తీ మద్యం సంఘటన రాష్ట్రమంతా నివ్వెరపోయేలా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కల్తీ మద్యం వల్ల సుమారుగా 421 మంది మృతి చెందినట్లు పత్రికలలో వార్తలు వచ్చాయన్నారు. ఇటీవల నెల్లూరు, విజయవాడ, పాలకొల్లు, ఏలూరు, పరవాడ తదితర ప్రాంతాల్లో కల్తీ మద్యం కేంద్రాలు బయటపడ్డాయని తెలిపారు. ప్రభుత్వ మద్యం పాలసీని రద్దుచేసి ప్రైవేటు షాపులను అనుమతించడం ద్వారా కల్తీ మద్యం వ్యాపారానికి అంకురార్పణ జరిగిందన్నారు. విచ్చలవిడిగా పర్మిట్ రూంలు ఇవ్వడమే కాకుండా, వేలం పాటలు నిర్వహించి మరీ బెల్ట్ షాపులను ఏర్పాటు చేశారని ఆరోపించారు. కల్తీ మద్యం వ్యవహారంలో ఖచ్చితంగా అధికార పార్టీ నాయకులు ఉన్నారని, పూర్తి నిజా నిజాలు తేల్చేందుకు సిబిఐ దర్యాప్తు కు ఆదేశించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైన్ షాపులు, బెల్ట్ షాపులలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించాలన్నారు. కల్తీ మద్యం వల్ల మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం మద్యం పాలసీని రద్దుచేసి తిరిగి ప్రభుత్వమే మద్యం షాపులను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, టౌన్ వైసిపి అధ్యక్షుడు ఏకా శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ జోన్ 8 ప్రజా ఫిర్యాదుల వేదికలో 7 స్వీకరణ

సత్వర పరిష్కారం కోసం అధికారులకు జెడ్సీ శంకర్రావు ఆదేశాలు



వేపగుంట, పెన్ పవర్, అక్టోబర్ 13 : విశాఖ గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలోని జోన్ 8 – వేపగుంట జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్) కార్యక్రమంలో 7 ఫిర్యాదులు అధికారులకు అందాయి. ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్ శంకర్రావు నేతృత్వం వహించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం, జెడ్సీ శంకర్రావు ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిశీలించి, నిర్దిష్ట సమయానికి పరిష్కార నివేదిక ఇవ్వాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజల సమస్యలపై జాప్యం లేకుండా స్పందించాల్సిన బాధ్యత మనందరిమీద ఉందన్నారు. స్వీకరించిన ఫిర్యాదుల ప్రకారం టౌన్ ప్లానింగ్ విభాగానికి %-% 5, ఈఈ (ఇంజినీరింగ్ శాఖకు) – 1, రెవెన్యూ శాఖకు – 1 అందాయి. ప్రజలు వచ్చిన సమస్యలను జాగ్రత్తగా వినిపించిన అనంతరం, సంబంధిత శాఖల అధికారులు సమస్యలను సత్వరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జోన్ 8లో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి చేర్చే ప్రయత్నం పౌరుల విశ్వాసాన్ని పెంచుతున్నదని పలువురు పేర్కొన్నారు. ఈ తరహా ఫిర్యాదుల వేదికలు ప్రజల మద్య ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచేందుకు మద్దతు ఇస్తాయని అభిప్రాయపడ్డారు.

## నకిలీ మద్యం నిర్మూలనపై వైసిపి వినూత్న పోరాటం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెందుర్తిలో హోరాహోరీ ఉద్యమం





పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 13 : రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిపోతున్న నకిలీ మద్యం మాఫియా పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి గళం వినిపిస్తోంది. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పెందుర్తి నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఆధ్వర్యంలో ఒక సమర్థవంతమైన ఉద్యమానికి నాంది పలికింది. దుర్గానగర్ లో గల ఎక్సైజ్ %డ% ప్రోహిబిషన్ స్టేషన్ కు నాయకులు వెళ్లి, పెందుర్తి ఎక్సైజ్ ఎస్ఐ జి. శ్రీనివాసరావుకి ప్రత్యేక వినతిపత్రం అందజేసారు. నకిలీ మద్యం వ్యాప్తిని అరికట్టాలని, దీనివల్ల పేద ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ నారావారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేకపోయి, నేతల అండదండలతో నకిలీ మద్యం తయారీ కేంద్రాలను ఒక్క కథానాయకుల 'కుటీర పరిశ్రమలగా మార్చేసింది. పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. పరవాడ మండలంలో ఇటీవలే భారీగా నకిలీ మద్యం డంప్ పట్టుబడిన ఘటన దీనికి తార్కాణమని పేర్కొన్నారు. స్థానిక నేతల అండతో బెల్ట్ షాపులు పెచ్చుమీరిన మోతాదులో నడుస్తున్నాయనీ, వీటిని వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో రాష్ట్ర ఎస్ఇసి సభ్యులు శరగడం చిన్న అప్పలనాయుడు, సీనియర్ నాయకులు గండి రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడిగుడ్ల దేవి సాంబతో పాటు పలువురు వార్డు అధ్యక్షులు, బీసీ సెల్ నాయకులు, మండల, జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు. ఇది ఒక ఐక్యపూర్వక ఉద్యమంగా మలచడం గమనార్హం. ఈ కార్యక్రమం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, నకిలీ మద్యం లాంటి సమస్యలపై ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్న హెచ్చరికను స్పష్టంగా ఇచ్చింది. ప్రజల ఆరోగ్య భద్రతకే కాదు, సమాజ శాంతి భద్రతలకూ ముప్పుగా మారిన ఈ మాఫియా మీద పట్టు సాధించేందుకు పాలకుల కళ్ళు తెరవాలని పార్టీ నేతలు కోరుతున్నారు. ఈ ఉద్యమం ఒకసారి శాసనసభ్యుల స్థాయిలో కాక, గ్రాస్‌రూట్ స్థాయిలో ప్రజల జీవితాలకు పట్టిన విషమాన్ని అడ్డుకునే సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది. రాజకీయ విమర్శలకన్నా మానవీయ కోణంలో ఇది సమాజానికి అవసరమైన ఉద్యమంగా నిలవాలి.

## భీమిలిలో నకిలీ మద్యం వ్యతిరేకంగావైఎస్ఆర్ కాంగ్రెస్ నిరసన ర్యాలీ





భీమిలి, పెన్ పవర్, అక్టోబర్ 13 :నకిలీ 'ఎన్' బ్రాండ్ మద్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భీమిలిలో సోమ వారం భారీ నిరసన ర్యాలీ జరిగింది.

ఈ కార్యక్రమానికి భీమిలి అసెంబ్లీ ఇన్చార్జి, విజ యనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) నేతృత్వం వహించారు. భీమిలి పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎక్సైజ్ కార్యాలయం వరకు సాగి, అక్కడ వినతిపత్రం అందజేశారు.చిన్న శ్రీను మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు నాయుడు మద్యం బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరిస్తున్నారు. టీడీపీ నేతలే నకిలీ మద్యం సిండికేట్ నడిపిస్తున్నారు, అన్నారు.ఆయన నకిలీ మద్యం తయారీ, పంపి ణీలో ఉన్నవారిపై సీ.బీ.ఐ దర్యాప్తు జరిపిం చాలని, మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

మద్యం షాపులను మళ్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడపాలని, అక్రమ బెల్టు షాపులు, పర్మిట్ రూములు రద్దు చేయాలని సూచించారు.

మహిళా నాయకులు నకిలీ మద్యం సీసాలను పగలగొట్టి నారా వారి సారా అరికట్టాలి కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో మహిళా నేతలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్



విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 13 :ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రజా దర్బార్ ప్రధాన లక్ష్యమని, ప్రతి వినతిని నిశితంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ గారు తెలిపారు. సోమవారం ఉదయం తన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బా ర్లో ఆయన స్వయంగా ప్రజల నుంచి వినతు లు స్వీకరించి, సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.

ప్రతి వినతిని సంబంధిత విభాగాధికారులకు అందజేసి, నిర్దేశిత గడువులోగా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని, ఎల్.ఆర్.ఎస్.2020 పథకం కొనసాగింపుతో ప్రజలు తమ ఆస్తులను చట్టబద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్లో మొత్తం ఆరు వినతులు అందగా, వాటిలో ప్లానింగ్ విభాగానికి 3, ఎస్టేట్ విభాగానికి 2, ఇంజనీరింగ్ విభాగానికి 1 వినతి అందినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె. రమేష్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## హుకుంపేట కేజీబీవీ పాఠశాల్లో ( సిపిఆర్) పై అవగాహన కల్పించిన రెడ్ క్రాస్ సొసైటీ.

పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 13:అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పాడేరు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో ఈరోజు అనగా సోమవారము హుకుంపేట కేజీబీవీ కళాశాలలో " సిపిఆర్ పై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి జి గౌరీ శంకర్రావు మాట్లాడుతూ... ప్రాణాన్ని రక్షించే ఈ నైపుణ్యం పై అందరిలో ను అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశం అన్నారు. గుండె ఆగిపోయినప్పుడు మెదడు ముఖ్యమైన అవయవాలకు రక్త ప్రసరన ను నిర్వహించేందుకు సహాయపడే ప్రక్రియ సిపిఆర్ అన్నారు. జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్ భార్గవ్ మాట్లాడుతూ... సిపిఆర్ అనేది ఒక వ్యక్తి శ్వాస తీసుకోవడం, లేదా హృదయ స్పందన ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర చికిత్స అని అన్నారు, సిపిఆర్ ఒక ప్రాణాన్ని కాపాడడంలో సహాయ పడుతుందని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థులచే సిపిఆర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ గంగరాజు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ప్రసాద్ నాయుడు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



## జీఎస్టీ అమలుపై ప్రత్యేక దృష్టి
## స్థానిక సంస్థల ద్వారా ప్రచారం తప్పనిసరి



**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 13:** దేశవ్యాప్తంగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అమలులో భాగంగా, పర్యాటక మరియు నిర్మాణ రంగాలకు సంబంధించిన తగ్గింపు ప్రయోజనాలను వెంటనే ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు.

జి ఎస్ టి పై అవగాహనా అవసరం అని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యంగా పర్యాటక సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈ కొత్త రేట్ల వల్ల కలిగే ఆర్థిక లాభాలపై దృష్టి సారించాలని ఎంపీడీఓలకు, పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.

**పర్యాటక రంగానికి భారీ ఊతం**

హోటల్ రూమ్ అద్దెలు తగ్గుముఖం: రూ. 7,000 లేదా రూ. 7,500 లోపు అద్దె ఉన్న హోటల్ రూమ్‌లపై వర్తించే మొత్తం జీఎస్టీలో దాదాపు 10% వరకు తగ్గింపు లభిస్తోంది. దీని ఫలితంగా, రెండు లేదా మూడు రోజుల పాటు బస చేసే పర్యాటకులకు కనీసం రూ. 1,500 నుండి రూ. 2,000 వరకు ఆదా అవుతుందన్నారు. అలాగే పర్యాటక రంగానికి సంబంధించిన బస్సుల పైనా జీఎస్టీ తగ్గింపు వర్తించింది. ఈ ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు 'సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్' అనే నినాదంతో విస్తృత ప్రచారం చేయాలన్నారు.

అలాగే అరకు మ్యూజియం, మారేడుమిల్లి, లంబసింగి వంటి పర్యాటక గమ్యస్థానాలలో మరియు అన్ని రిసార్ట్‌లు, హోటళ్లు, చిన్న రెస్టారెంట్ల వద్ద పాత ధర ఎంత, కొత్త ధర ఎంత అనే వివరాలను పోల్చి చూపే శాశ్వత పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల అధికారులను ఆదేశించారు. హరిత రిసార్ట్‌లు, %ూ్రాంణజ, ×ుణాూ% వంటి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న రిసార్ట్‌లు ఖచ్చితంగా తమ సొంత ఖర్చుతో ఈ బ్యానర్లను ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ప్రజలకు జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించి, పాత రేటుకు బస చేయకుండా నివారించాలన్నారు.

జీఎస్టీ బృందం ఈ ప్రచార పోస్టర్లు, బ్యానర్లను సిద్ధం చేసి, సరఫరా చేయాలని, వాటిని అన్ని పర్యాటక ప్రాంతాలలో ప్రదర్శించేలా ఎంపీడీఓలు మరియు పంచాయతీ కార్యదర్శులు అమలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ సమగ్ర ప్రచారం వల్ల పర్యాటక రంగం, ఆతిథ్య సేవలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖపట్నంలో నకిలీ మద్యంపై
## వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ

◆ పార్టీ నేతలు ప్రజల ప్రాణాలను రక్షించాలి అని ఆందోళన వ్యక్తం చేశారు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 13 :**రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్య ఉత్పత్తి పెరుగు తూ, ప్రజల ఆరోగ్యానికి పెద్ద ముప్పు సృష్టి స్తున్న పరిస్థితిని ఎదుర్కునేందుకు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సక్రియంగా ముందు కొచ్చింది. జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు నేతృత్వంలో, స్థాని క పార్టీ నేతలు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, మాధవదార కు ర్యాలీ నిర్వ హించి వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టు మూరి సతీష్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరే టర్లు, పార్టీ మండల అధ్యక్షులు, సిటీ నేతలు, వార్డు అధ్యక్షులు, మాజీ రాష్ట్ర మరియు బిసి కార్పొరేషన్ చైర్మన్ %ు% డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మరియు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

పార్టీ నేతలు, నకిలీ మద్య ఉత్పత్తి పై కట్టుది ట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యం, భద్రత మరియు సమాజ రక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రజల హక్కుల పరిర క్షణలో పార్టీ దృఢమైన సంకల్పాన్ని ప్రతిబింబిం చింది.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా కూటమి పాలన




మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ గణబాబు కీలక ప్రకటనలు




**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 13 :**విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఐటీ, పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధిలో కొత్త శకాన్ని ప్రారంభించిందని స్పష్టం చేశారు.

**డిజిటల్ విప్లవానికి విశాఖ కేంద్రం..**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ హస్తాక్షరాలతో విశాఖపట్నంలో డేటా సెంటర్ కు శంకుస్థాపన జరగడం గర్వకారణమని గణబాబు తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు హైదరాబాద్ కు మైక్రోసాఫ్ట్ ను తీసుకురావడమే కాక, ఇప్పుడు గూగుల్ తో ఒప్పందం ద్వారా విశాఖను గేమ్ ఛేంజర్ గా మార్చే దిశగా అడుగులు వేయడాన్ని ఆయన గొప్ప విజయంగా అభివర్ణించారు.

**పెట్టుబడుల ప్రవాహానికి చంద్రబాబు అనుభవం ప్రధాన ఆధారం..**

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వెనుకబడిన పెట్టుబడులు ఇప్పుడు తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయని గణబాబు తెలిపారు. గత 16 నెలల పాలనలో, 26 కొత్త పారిశ్రామిక విధానాలు, సింగిల్ విండో విధానం అమలు ద్వారా రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు, రూ.9 లక్షల ఉద్యోగ అవకాశాలు రాష్ట్రం పొందిందని వివరించారు. అమరావతిలో "క్వాంటం వ్యాలీ", విశాఖలో "గూగుల్" వంటి సంస్థల మద్దతు దీనికి నిదర్శనమని తెలిపారు.

**నగర ప్రణాళికలపై దృష్టి..**

రాబోయే కాలంలో మరో 5 లక్షల ఉద్యోగ అవకాశాలు ఏర్పడే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొనేందుకు ఐదు జిల్లాల స్థాయిలో మాస్టర్ ప్లాన్‌లు సిద్ధం చేయాలని కలెక్టర్లకు మంత్రి లోకేష్ ఆదేశించినట్టు గణబాబు వెల్లడించారు.

**కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమపాళ్లలో..**

సంక్షేమ పథకాలు, పారదర్శక పాలనతో పాటు, సమగ్ర అభివృద్ధిని కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని గణబాబు స్పష్టంచేశారు. అభివృద్ధి హోదాలో ముందుకు నడిపిస్తూ ప్రజలకు నమ్మకాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ, టీడీపీ నాయకులు నారిపిన్ని సత్తిరాజు, యలమంచిలి ప్రసాద్, నరవ అనూష తదితరులు పాల్గొన్నారు. ఈ మీడియా సమావేశం ద్వారా టీడీపీ నేతలు ముఖ్యంగా ఐటీ రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ, విశాఖను దేశీయ మరియు అంతర్జాతీయ పెట్టుబడులకు కేంద్రంగా మలచే దిశగా ఉన్నదాన్ని స్పష్టంగా చూపించగలిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ వంటి నేతల అనుభవం మరియు టెక్నాలజీపై దృష్టి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని ప్రతీతి కలుగుతుంది. అలాగే, గత ప్రభుత్వపు నిర్లక్ష్యం అంశాన్ని ప్రస్తావించడం ద్వారా ప్రజల ఆలోచనలను ప్రభావితం చేయాలన్న వ్యూహాత్మక ప్రయత్నం కూడా కనిపిస్తోంది.

## ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం (హుకుంపేట )మరియు
## రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్.







**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 13:**ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో హుకుంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ నాగ వెంకట్ సాహిత్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాల్గొన్న అధికారులకు గిరిజన విలేకరులు ఆధ్వర్యంలో దుస్సాల్వతో సన్మానించి మెమొంట్లను సత్కరించారు.అసిస్టెంట్ కలెక్టర్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

ముందుగా క్షయ వ్యాధిగ్రస్తులకు ఆహార బుట్టలు పంపి కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ అపోహాలను వీడండి రక్తదానం చేయండి రక్తం దానం చేయడం వల్ల మరొక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రక్తం కొరత ఎక్కువ ఉండటంతో దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గర్భిణీ స్త్రీలకు, సికిల్ సెల్స్ ఎనీమియా క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రమాదాలు గురైన రోగులకు సకాలంలో రక్తం లేక ఉమ్మడి జిల్లా నుంచి తెప్పించేయాల్సిన పరిస్థితి ఉందని దీని దృష్టిలో పెట్టుకొని అందరూ సహకరించాలని ఆయన కోరారు. హుకుంపేట గిరిజన విలేకరుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విశేష స్పందన రావడం జరిగిందని మరిన్ని ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో భవిష్యత్తులో చేయాలని ఆయన ఆకాంక్షించారు. సేవ కార్యక్రమం నిర్వహించిన మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులను పౌష్టికాహారాలను పంపించడం వారిని ప్రోత్సహించడం అని ఆయన అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు భరోసా కల్పించి మేమున్నామని హుకుంపేట గిరిజన విలేకరుల ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అందులో నన్ను కూడా భాగస్వామ్యం చేయడం ఎంతో సంతోషంగా ఉన్నారు. సీఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ 11 మంది దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తం దానం చేయడం శుభ పరిమాణం అన్నారు. రక్తం దానం చేసి ప్రాణదాతలు కండని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీవో శ్రీధర్, డిప్యూటీవో మండల విద్యాశాఖ అధికారి. ఎస్ చెల్లయ్య, విద్యాశాఖ అధికారి,కె.ఈశ్వరరావు, ఇన్చార్జి ఎంపీడీవో సన్యాసిరావు,పి.ఆర్. జె. ఇ. సంజీవరావు, మండల శాఖ అధికారులు టిడిపి నాయకులు, గిరిజన విలేకరుల సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దారకొండలో భారీ వర్షం - నీటమునిగిన ఎలిమెంటరీ స్కూల్

### మధ్యాహ్నం స్కూల్‌కు శెలవు ప్రకటించిన ప్రధానోపాధ్యాయుడు







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 13:**జీకే వీధి మండలం దారకొండలో గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం మధ్యాహ్నం కురిసిన కుండపోత వర్షానికి స్థానిక ఎలిమెంటరీ స్కూల్ పూర్తిగా నీటమునిగింది. వర్షం సమయంలో భోజన విరామం కావడంతో, విద్యార్థులు భోజనానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు వరకూ నీరు చేరి, వంటగది సహా తరగతిగదుల్లోకి నీరు ప్రవేశించింది.స్థానిక కాలువపై అక్రమంగా నిర్మించిన ఇళ్ల కారణంగా నీటి పారుదల నిలిచిపోయి, స్కూల్ ముంపునకు గురైంది అని అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందించిన విద్యార్థుల తల్లిదండ్రులు, అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.స్కూల్‌లో భారీగా నీరు చేరిన నేపథ్యంలో, మధ్యాహ్నం స్కూల్‌కు శెలవు ప్రకటించామని, వర్షం తగ్గిన అనంతరం విద్యార్థులను సురక్షితంగా ఇళ్లకు పంపించామని ప్రధానోపాధ్యాయుడు కె. సుబ్బారావు తెలిపారు.

# ప్రతి జాబ్ కార్డు దారుడికి ఖచ్చితంగా పని కల్పించాలి.

- వంతల దేవదాసు.ఎస్సీ. ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు.

**అరకులోయ పెన్ పవర్ 13:** మండలం చొంపి గ్రామపంచాయతీలో సోమవారం గ్రామస్థులతో ముఖాముఖి భేటీ నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు, గ్రామ పెద్దలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రధాన ఉద్దేశ్యం ప్రతి జాబ్ కార్డు కలిగిన కుటుంబానికి పని హక్కు కల్పించాల్సిన అవసరం పై దృష్టి సారించడమే అన్నారు.
గతంలో చొంపి గ్రామస్థులు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిగణనలోకి తీసుకొని, వాటి ఆధారంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల అమలు పద్ధతులు, పనుల లబ్ధిదారులకు జరిగిన మేఘాల వాహక వ్యవహారాలను పరిశీలించాను. ఈ పరిశీలనలో, పనులు ప్రారంభించడంలో జాప్యం, పని రికార్డులు, వేతన చెల్లింపులు, ఎంపిక విధానం వంటి అంశాలపై గ్రామస్థుల నుంచి ప్రశ్నలు రాబట్టి, తగిన సమాధానాలు ఇవ్వబడ్డాయినీ,ఈ గ్రామసభలో నా దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలు, పనుల పంపిణీలో అసమతుల్యత వేతన చెల్లింపుల్లో ఆలస్యం కొన్ని పనులు లబ్ధిదారుల ఆమోదం లేకుండానే నమోదు కావడం, గతంలో వేసిన పనులపై స్పందన లేకపోవడం, ఈ సమస్యలపై అధికారుల తక్షణ చర్యలు తీసుకొని, వాస్తవ సమస్యలను వారి సమక్షంలోనే పరిష్కరించడం జరిగిందనీ.



, గ్రామస్థుల ప్రతినిధులతో కలసి గ్రామాభివృద్ధి కోసం మరిన్ని పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టేందుకు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి స్వాభి రాంచందర్, చోంపి గ్రామ పంచాయతీ సర్పంచ్ కురడబోయిన సుభద్ర, ఉపాధిహామీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# వి ఓ ఎ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి





- సిఐటియు పోరాట ఫలితంగా విఓఎలా కాలపరిమితి సర్క్యులర్ రద్ద.
- విఓఎల జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్టి పోతురాజు

**అరకులోయ పెన్ పవర్ 13**:వెలుగు విఓఏల అభినందన సభ అరకులోయ ఆదివాసి గిరిజన సంఘం భవనంలో సోమవారం టి బాలకృష్ణ అధ్యక్షతన సభ జరిగింది. ఈ అభినందన సభలో ముఖ్యఅతిథిగా విఓఏల జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ పోతురాజు హాజరై సభనుద్దేచించి మాట్లాడారు. సిఐటియు ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు పోరాట ఫలితంగా మూడు సంవత్సరాల పరిమితి సర్కులర్ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. విఒఏలకు ఉద్యోగ భద్రత,ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. హెచ్ఆర్ఏ పాలసీ అమలు,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,ప్రభుత్వం 5జి సెల్ ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్బీ రాజ్ కుమార్ మాట్లాడుతూ విఓఏల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం స్పందించి గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలన్నారు. విఓఏలకు బకాయిపడ్డా జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పోతురాజు, ఉపాధ్యక్షులు పి భాస్కర్,ఆరు మండలాల అధ్యక్షకార్యదర్శులు, రంజిత,దుర్గ,రాజు,పార్వతి,చిన్ని,సూరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ అవేర్‌నెస్ వారం 2025 ప్రారంభం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 13** :కార్డియో పుల్మనరీ రీససిటేషన్ అవేర్‌నెస్ వారం 2025ను ఈ ఏడాది అక్టోబర్ 13 నుంచి 17 వరకు దేశవ్యాప్తంగా అధికారికంగా జరుపు కుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రారంభిం చింది. దీని ముఖ్య ఉద్దేశ్యం సీపీఆర్ అనే ప్రాణరక్షక నైపుణ్యాలపై ప్రజలలో అవగా హన పెంచడం మరియు శిక్షణలో వారి పాల్గొనడం ప్రోత్సహించడం.
ఈ కార్యక్రమంలో కింగ్ జార్జ్ హాస్పిటల్ న్యూవరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, ఏఎంసీ ప్రొఫెసర్ మరియు డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ సంధ్యా దేవి అనస్తీషియాలజీ, డాక్టర్ కె.శ్రీలక్ష్మి ట్రామా %ఎ% ఎమర్జెన్సీ మెడిసిన్, డాక్టర్ విఐసెన్ మూర్తి ఎమర్జెన్సీ మెడిసిన్ అసో సియేట్ ప్రొఫెసర్, డాక్టర్ యశనవీన్ స్కిల్ ల్యాబ్ నోడల్ ఆఫీసర్, డాక్టర్ కెలపరంజ్ మరియు డాక్టర్ రెడ్డి కిరణి కుమార్ స్కిల్ ల్యాబ్ కోఆర్డినేటర్ లు పర్యవేక్షణలో సీపీఆర్ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఏఎంసీ కేజ్‌హెచ్ లో నర్సింగ్ విద్యార్థులకు, అలాగే సైకియాట్రీ ఆసుపత్రిలో ఆరోగ్య కార్యకర్తలకు సీపీఆర్ శిక్షణ చేయబడిం ది. రాబోయే రోజుల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు వివిధ వసతులలో మరియు ఆంధ్ర విశ్వవి ద్యాలయం వంటి ప్రాంతాల్లో కొనసాగించబ డతాయి. అదనంగా, అక్టోబర్ 16 గురువారం న బీచ్ రోడ్ లో సీ.పీ.ఆర్ అవేర్‌నెస్ వాక్ కూడా నిర్వహించబ డనుంది.



# విద్య, పోషణ, సాంస్కృతిక కార్యకలాపాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నిమగ్నత





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 13** :దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పలు వార్డుల్లో వివిధ కార్యక్రమాల్లో సక్రమంగా పాల్గొన్నారు. విద్యార్థుల అవసరాల నుండి సామాజిక భద్రత వరకు, ప్రజల సంక్షేమా నికి సంబంధించిన పలు కార్యక్రమాలను నిర్వ ర్తించారు.31 వ వార్డు ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం జైల్ రోడ్ వద్ద గల ఇంటర్ కళాశాలలో స్వచ్ఛమైన నీటి వినియోగం కోసం ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మె ల్యే ప్రారంభించారు. ఈ అవకాశంలో వేదాంత కంపెనీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వంశీకృష్ణ గారు విద్యార్థుల సమస్యలను తెలుసుకుని, కళాశాల అభివృద్ధికి తన సహకారాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్, స్థానిక పార్టీ నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.
33 వ వార్డు 8 వ రాష్ట్ర పోషణ మాసం ఉత్సవా లు కుమ్మరి వీధి సామాజిక భవనంలో నిర్వ హించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు స్థానిక జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు సరైన పోషణ అవసరాలపై అవగాహన కల్పిం చారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా లభించే పోషక పదార్థాలను పరిశీలించారు మరియు పలువురికి సత్కారం నిర్వహించారు.
35 వ వార్డు దుర్గామాతా నవరాత్రి అన్నదాన కార్యక్రమం వేలంపేటలో ఘనంగా అన్నదానాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారి దర్శనం అనంతరం అన్న ప్రసా దాన్ని ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డిం చారు. స్థానిక పార్టీ నేతలు, భక్తులు కార్యక్రమం లో పాల్గొన్నారు. 30 వ వార్డు శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ జెండా పండగ ఉత్సవం కోడిపందాల వీధిలో అమరిక చేసిన 70 అడుగుల జెండా పండగలో పాల్గొని, భక్తులతో పండగను ఘనంగా జరుపు కున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజలతో సంస్కృతి మరియు భక్తి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.
ఈ కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రజల సంక్షేమం, విద్య, పోషణ మరియు సాంస్కృతిక అభివృద్ధి కోసం సక్రమంగా కృషి చేస్తున్నారని ప్రాధాన్యత ఇచ్చారు.

# దాసరిపుట్టులో సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాలి

- మంచినీటి సౌకర్యం కల్పించాలి.
- భరింగుల రోడ్డు నిర్మాణం చేపట్టాలి.
- సిపిఎం నాయకులు జి సీతారాం, జీ నారాయణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 13.** మండలంలో గల కరీముఖిపుట్టు పంచాయతీ పరిధిలో గల దాసరిపుట్టు గ్రామంలో 800 మీటర్లు సిసి రోడ్డు నిర్మించాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం నాయకులు జీ సీతారాం, జి నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ.. దాసరిపుట్టులో తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని, సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వం ఉన్నప్పుడు అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అదేవిధంగా భరింగుల రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, రామన్న ప్రసాద్, ప్రజలు పాల్గొన్నారు.



# జాతీయ మానవ హక్కుల సంఘానికి వైసిపి ఫిర్యాదు.

విద్యార్థులు మరణాలు పై జాతీయ మానవ హక్కుల సంఘానికి వైసీపీ పిర్యాదు.



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 13. పెన్ పవర్.**కురుపాం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల లో ఇద్దరు విద్యార్థులు తోయక,అంజలి.తోయక కల్పన.మరణం 140మందికి ఏకకాలంలో హెపటైటిస్ ఎ వ్యాప్తి,ఏకలవ్యపాఠశాల లో 30మంది కి సోకిన ఘటనపై జాతీయ మానవహక్కుల సంఘం-డిల్లీ వారికి రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు ఎంపీ గుమ్మ తనూజా రాణి,ఎంపీ డాక్టర్ గురుమూర్తి ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ కు లిఖితపూర్వకంగా ప్రియాదు చేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వందలాదిమంది ఆసుపత్రిలో మంచాన పడ్డారని పేర్కొన్నారు.సమగ్రమైన దర్యాప్తు నిర్వహించి విద్యార్థులకు నష్టపరిహారము ఇవ్వాలని,జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ కు లిఖితపూర్వకంగా కోరడమైందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి లు,పాముల పుష్ప శ్రీవాణి.పీడిక రాజన్న దొర.మాజీ ఎంపీ మాధవి.మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి. మన్యం జిల్లా అధ్యక్షుడువైసిపి మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరిషత్ రాజు.మాజీ జిసిసి చైర్మన్ డా శోభ స్వాతి రాణి.పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ సరుకులు తీసుకోవచ్చు.

- స్మార్ట్ రైస్ కార్డ్స్ పంపిణీ చేసిన.మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్.



**గుమ్మలక్ష్మీపులం అక్టోబర్ 13.పెన్ పవర్.**మండలం,లో గల తాడికొండ గ్రామ పంచాయతీ కేంద్రంలో సోమవారం నాడు క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డ్ లను గుమ్మలక్ష్మీపురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.మండల కన్వీనర్ మాట్లాడుతూ.ఈ స్మార్ట్ కార్డులు వలన రేషన్ సరకులు పక్కదారి పట్టే అవకాశం ఉండదని స్మార్ట్ కార్డుల అత్యవసర పరిస్థితుల్లో గుర్తింపు కార్డు ఉపయోగించవచ్చని.స్మార్ట్ కార్డుతో నిత్యవసర వస్తువులు రాష్ట్రంలో ఎక్కడైనా తీసుకోవచ్చని దీనివలన సరఫరా వ్యవస్థ వేగవంతం అవ్వడమే కాకుండా ధలారుల మోసాలకు అడ్డుకటు వేయవచ్చని ఆయన అన్నారు.కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడ్డాకుల గంగరాజు,గ్రామ కమిటీ అధ్యక్షులు,అడ్డాకుల పకీరు,పెసా కమిటీ కార్యదర్శి ముండంగి సంతోష్ కుమార్,వీఆర్వో పుష్పావతి,సేల్స్ మాన్ మధు,మరియు సచివాలయం సిబంది పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో రెండవ సెమినార్ ప్రారంభం

డాక్టర్ ఎం విజయ భారతి





**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 13:-** డిగ్రీ కళాశాలలో రెండవ జాతీయ సెమినార్ ఘనంగా ప్రారంభించడం జరిగింది ఈ సెమినార్కు ముఖ్య అతిథులు ప్రొఫెసర్ కె కనక కుమార్ చాంద్ కీ నోట్ స్పీకర్ మరియు ప్రొఫెసర్ కె వి కె చాంద్ రిసోర్స్ పర్సన్ చంద్ బ్రదర్స్ ఆంధ్ర యూనివర్సిటీ నుండి హాజరైనారు ఈ జాతీయ సెమినార్ కు డాక్టర్ ఎం విజయ భారతి అధ్యక్షత వహించారు ట్రాన్స్ఫార్మింగ్ ఇన్నోవేషన్స్ ఛాలెంజర్ అనే అంశంపై ప్రధాన వక్తలు ప్రసంగించారు మరియు కళాశాల పరిశోధన పత్రాలను వివరించారు ఈ రెండవ జాతీయ సెమినార్ ప్రొసీడింగ్స్ ప్రిన్సిపల్ ఎం విజయభారతి అధ్యక్షతన రాబోయే తరానికి భారతదేశంలో కొత్త ఆవిష్కరణలు ఏ సంస్కరణలను ఏ విధంగా అధిరోహించడం పై వివరించడం జరిగింది ఈ పరిశోధన పత్రాలను కూడా ఈ సెమినార్లో సమర్పించడం జరుగుతుందని అధ్యాపకులతో మంగళవారం సెమినార్ జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలు తెలియజేశారు .

# కర్మయోగి అభియాన్‌లో బలపం పంచాయతీ

సర్పంచ్ రమేష్ నాయుడు



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబరు 13 :-** బలపం పంచాయతీ పరిధిలో జోహార్ వేలంజువ్వి దిగవలసపల్లి గ్రామాలలో సోమవారం కర్మయోగి అభియాన్ గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ రమేష్ నాయుడు అధ్యక్షత వహించారు.గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి దిలీప్ కుమారి మాట్లాడుతూ అవసరమైన మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు యాక్షన్ ప్లాన్ పంపించామని తెలిపారు. సర్పంచ్ రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామస్థులు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వార్డ్ సభ్యులు జానకమ్మ, గ్రామస్థులు మోహన్, చిట్టిబాబు, కూటమి నాయకులు నారాయణరావు, పేసా రంగారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య యోధుడు బిర్సాముండా సమాధికి నివాళులు

- బిర్సాముండా సమాధిని దర్శించటం జీవితంలోని మరపురాని క్షణం
- మొట్టడంరాజాబాబు






**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 13 :-** జారండ్ రాష్ట్రంలోని రాంచీలో భగవాన్ బిర్సాముండా సమాధిని దర్శించటం జీవితంలోని మరపురాని క్షణమని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు తెలిపారు. రాంచీలో జరిగిన జాతీయ ఆదివాసీ సమావేశానికి హాజరైన ఆయన, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సాముండా బ్రిటిష్‌లు 1900లో బంధించిన జైలును సందర్శించారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం ఆ జైలును మ్యూజియంగా మార్చినట్లు తెలిపారు. ఆ మ్యూజియంలో బిర్సాముండా అలాగే ఇతర ఆదివాసీ యోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి, అనంతరం బిర్సాముండా సమాధి వద్ద ఘనంగా నివాళు లర్పించారు. బిర్సాముండా వంటి మహావీరుల త్యాగాల వల్లే నేడు ఆదివాసీలు రిజర్వేషన్లు, హక్కులు, చట్టాలు అనుభవిస్తున్నారని రాజబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఉమ్మల దుర్గారెడ్డి, రాజస్థాన్ ప్రతినిధి అవిదేష్ గమేటి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 13:** పేద, మధ్యతరగతి కుటుంబాల వైద్య ఖర్చులకు ఆర్థికంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అండగా ఉంటుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. సోమవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి లబ్ధిదారులకు 16 లక్షల పదివేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో చికిత్స లేక ఇబ్బందులు పడకూడదని సంకల్పంతో ఈ పథకం అమలు అవుతుంది అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. పోలవరం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆధునిక పరికరాలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పోలవరం, బుట్టాయిగూడెం జనసేన మండల అధ్యక్షులు గనపర్తి చిన్న, మెట్ట బుచ్చిరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండలంలో 144 సెక్షన్ అమలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, అక్టోబర్ 13:** జీలుగుమిల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా భద్రతా కారణాలతో 144 సెక్షన్ అమలులోకి తీసుకువచ్చినట్టు సోమవారం ఒక ప్రకటనలో ఎస్ఐ వి క్రాంతి కుమార్ తెలిపారు. ఈ ఆదేశాలు ఈ నెల 30వ తేదీ వరకు అమలులో ఉండనున్నట్లు స్పష్టం చేశారు.

సెక్షన్ 144 ప్రకారం, ప్రజలు మూకుమ్మడి సభలు, బహిరంగ ర్యాలీలు, వ్యక్తిగత ఘర్షణలకు దారితీసే ఏవైనా సమావేశాలు నిర్వహించరాదు. ఐదు మందికి మించి గుంపులు కూడడం, బహిరంగంగా నిరసనలు చేపట్టడం, లేక ప్రజలలో కలహం రేకెత్తించే చర్యలు చేపట్టడం పూర్తిగా నిషేధించబడింది.

ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా చూడటానికి ఈ చర్యలు తీసుకున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని, పోలీసులకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అందరూ అర్థం చేసుకుని పోలీసుల సూచనలను గౌరవించాలని, ఎలాంటి అసౌకర్యం జరిగినా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# నకిలీ మద్యం దందా - వైసీపీ ముఠా కుట్రల అసలు రూపం బయటపడింది





- ప్రజల ప్రాణాలపై రాజకీయాలు -ఇదే జగన్ ముఠా అసలు స్వరూపం
- ప్రజల ప్రాణాలను రాజకీయ ప్రయోజనాల కోసం పణంగా పెట్టిన జగన్ పాలనపై పల్లా శ్రీనివాసరావు ఘాటు వ్యాఖ్యలు
- జీఎస్టీ 2.0 సంస్కరణలు - ప్రజల జీవితాల్లో ఆర్థిక సౌలభ్యానికి నూతన శకం తెచ్చిన మోదీ

గాజువాక :పెన్ పవర్ , అక్టోబర్ 13 కర్నూలు యం ఆర్ సి మీటింగ్ హాల్‌లో భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో జరిగిన జీఎస్టీ సంసిద్ధత సమావేశం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గారు పాల్గొని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఒకవైపు నకిలీ మద్యం దందాపై వైసీపీ కుట్రలను తీవ్రంగా ధ్వజమెత్తగా, మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రాముఖ్యతను ఆయన వివరించారు.

మద్యం కేసులో నిందితుడు జనార్ధన్‌రావు బహిరంగ ప్రకటనలు వైసీపీ పాలనలోని అసలు చీకటి కోణాన్ని బయటపెట్టాయన్ని జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ జరిగిందన్నది రాష్ట్ర ప్రజలకు ఇప్పుడు బహిర్గతం అయిందన్నారు . ప్రజల ప్రాణాలతో రాజకీయాలు ఆడిన వారిని చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని పల్లా తీవ్రంగా మండిపడ్డారు.

తంబళ్లపల్లెలో నకిలీ మద్యం తయారీకి జోగి రమేష్ ఆదేశాలిచ్చారనే విషయం నిందితుడు స్వయంగా చెప్పాడు. చంద్రబాబు పై బురదజల్లేందుకు వైసీపీ నాయకులు పన్నిన కుట్ర ఇంత ఘోరంగా ఉంటుందని ప్రజలు ఊహించలేదు. ఇబ్రహీంపట్నం నుంచి తంబళ్లపల్లె వరకు ఈ నకిలీ మద్యం నెట్‌వర్క్ ప్రజల ప్రాణాలను బలి తీసుకుంది. ఎన్నికల సమయంలో రాజకీయ లాభం కోసం మానవ ప్రాణాలను పణంగా పెట్టడం జగన్ రెడ్డి ముఠా దురాశల పరాకాష్ట అని, ఇది వైసీపీ అవినీతి, మద్య మాఫియా, దుర్వినియోగ పాలనకు అద్దం పట్టిన సంఘటన అని తీవ్రంగా వ్యాఖ్యానించారు.

జీఎస్టీ 2.0 సంస్కరణలపై మాట్లాడుతూ దేశ ఆర్థికవ్యవస్థలో ప్రధానమైన మార్పుకు ఇది శ్రీకారం అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన జీఎస్టీ 2.0 కేవలం పన్ను సంస్కరణ కాదని ఇది ప్రజల జీవన నాణ్యత పెంపుకు నూతన శకం. పేద, మధ్యతరగతి, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు అందరూ నేరుగా లబ్ధి పొందుతున్నారు అని అన్నారు.

జీఎస్టీ 2.0 వల్ల వాహనాల ధరలు తగ్గడం, నిత్యావసర వస్తువులపై పన్ను తగ్గించడం, విద్య, వైద్యం, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఊరట కలిగిస్తున్నాయని ఆయన వివరించారు. దసరా, దీపావళి పండుగలతో సమకాలీనంగా మోదీ గారి సంస్కరణలు ప్రజలకు నిజమైన ఆర్థిక పండుగగా మారాయి అని పల్లా అన్నారు .

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమా , కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కా రెడ్డి , మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టైక్వాండో స్కూల్ గేమ్స్ కు ఎంపికైన అంబాజీపేట విద్యార్థులు ఎంపిక



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్13:** ఈనెల 10,11,12, వ తేదీన టైక్వాండో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాపట్ల జిల్లా పేటేరూ గ్రామం హై స్కూల్ లో జరిగిన పోటీలలో అంబాజీపేట జడ్పీ హైస్కూల్ కు చెందిన. విద్యార్థులు ఎంపికయ్యారు. 20 కేజీల విభాగంలో కుడిపూడి కావ్య సుందరి హరిప్రియ లు ప్రథమ స్థానం లో నిలిచారు. 24 కేజీల విభాగంలో యెరుబండి ఇషా నాగ శ్రీనిజ రెండవ స్థానం కైవసం చేసుకున్నారు. వీరు త్వరలో పంజాబ్ లో జరగబోవు జాతీయ స్థాయి టైక్వాండో స్కూల్ గేమ్స్ న కు ఎంపికయ్యారని సీనియర్ కోచ్ పి. త్రిమూర్తులు తెలిపారు.

ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు ప్రజాప్రతినిధు లు అభినందించారు. కోచ్ పి. భార్గవి శ్రీకళ. నారాయణ పాల్గొన్నారు.

## రైతులు రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించుకోవాలి



**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్13:** రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించుకోవడం వల్ల భూసారాన్ని పెంపొందించుకోవచ్చని ఆచార్య ఎన్జరంగా వ్యవసాయ విద్యాలయ. జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం. నందకిషోర్ అన్నారు. జీవన ఎరువులు అవగాహన వారోత్సవాల్లో భాగంగా పుల్లేటికుర్రులో సర్పంచ్ జల్లి బాలరాజు అధ్యక్షతన జీవన ఎరువులు వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన ఎరువులు, ఎన్ని రకాలు, వాటిని ఎలా వృద్ధి చేసుకోవాలి వీటిపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. జీవన ఎరువుల్లో ఆజ స్పైరిల్లమ్, అజటోబాక్టర్, అజోల్లా, సూడోమోనాస్, పాస్ఫేట్ సాల్ బూయలైజింగ్ బ్యాక్టీరియా, పోటాష్, పాల్ బ్యూలైజింగ్ బాక్టీరియా వాటిపై రైతులకు వివరించారు. ద్రవ రూప జీవన ఎరువులు వరి పంటల్లో ఎలా వినియోగించాలి. ఎంత మోతాదులో వాడాలి. ఎప్పుడు వాడాలి వంటి విషయాలను రైతులకు వివరించారు. రావేష్ విద్యార్థులు ఒక్కొక్క జీవన ఎరువుల పై రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓ, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ఆడపిల్లను రక్షిద్దాం చదివిద్దాం



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 13:** సీతానగరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సీతానగరం గ్రామంలో కస్తూర్బా గాంధీ జాతీయ స్మారక ట్రస్ట్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె. శైలజ రాణి ఆధ్వర్యంలో ఆశ్రమ ప్రతినిధి జి. సుశీల అధ్యక్షతన సోమవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని ప్రోత్సహించుకుని ఆడపిల్లలను రక్షిద్దాం కార్యక్రమంపై తల్లితండ్రులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ కెశైలజ రాణి మాట్లాడుతూ ఆడపిల్లలను పుట్టిన దగ్గరనుంచి వివక్షత లేకుండా మగ పిల్లలతో సమానంగా జీవన అవకాశాలు విద్య అవకాశాలు కలిగించి వారిని అభివృద్ధి చెందేలా అన్ని రంగాల్లో భాగ్యస్వామ్ కల్పించాలని సమాజంలో అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రభుత్వ కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఎం సుధామాయి, ఎం పి హెచ్ ఓ వైయస్ రాయుడు, పిహెచ్ ఎన్ కె. ఆదిలక్ష్మి, సూపర్వైజర్ కే. సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ పి. నందీశ్వరరావు, ఏఎన్ఎం కే. శారద, ఆశా కార్యకర్తలు దేవి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాలపై - కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13**

భారీ ప్రమాదాలు నివారణ ఫ్యాక్టరీలు సంభావ్యత ,భద్రతా ప్రమాణాలపై తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పారిశ్రామిక భద్రతా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ ఆధ్వర్యంలో కమిటీ నిర్వహించింది. సమావేశంలో భారీ ప్రమాదాలు నివారణ ఫ్యాక్టరీలు సంభావ్యత ఉన్న కర్మాగారాలు సమీక్ష లో పాల్గొన్నాయి జిల్లాలో మొత్తం 35 భారీ ఫ్యాక్టరీలు ఉన్నాయి, ఇందులో ఎ-కేటగిరీ 9, బి 1-కేటగిరీ 13, బీ2-కేటగిరీ 13 ఉన్నాయి. గత సమావేశం తర్వాత తీసుకున్న భద్రతా చర్యలను సమీక్షించారు.

కలెక్టర్ కీర్తి చేకూరి నేతృత్వంలో ప్రతి ఫ్యాక్టరీ తప్పకుండా భద్రతా అధికారి నియమించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అమలు చేయాలని, రొటీన్ గా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలన్నారు. భద్రతా వృత్తాలు, జోన్లు ఏర్పాటు చేయాలని, ప్రజలు కూడా ప్రమాదాలు పట్ల అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వార్షిక భద్రతా శిక్షణ క్యాలెండర్ విడుదల చేయడం, భద్రతా మాన్యువల్, భద్రతా బుక్‌లెట్ తో కార్మికులకు అవగాహన కల్పించడం, భద్రతా నిర్వహణను కచ్చితంగా పాటించడం, ఎమర్జెన్సీ అలారం సిస్టమ్ సజావుగా పనిచేయడం, సెన్సర్ యాక్టివేషన్ జిల్లా అధికారులను అప్రమత్తం తదితర అంశాలను అమలు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచనలు చేశారు.

భద్రతా చర్యల పై ప్రతీ ఫ్యాక్టరీ 45 రోజుల్లో పూర్తి రిపోర్ట్ సమర్పించాలనీ కలెక్టర్ తెలియ చేశారు. ,ఇందులో ఆన్-సైట్ , ఆఫ్-సైట్ భద్రతా చర్యలు, మాక్ డ్రిల్ ఫలితాలు, హెచ్చరిక వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు.

ప్రమాదం సంభవిస్తే ఆటోమేటిక్ అలారం ఎస్ ఎమ్ ఎస్ సిస్టమ్ ద్వారా సంబంధించిన అధికారులు వెంటనే అప్రమత్తం కావలసిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాల్యూషన్ కంట్రోల్ బోర్డు హాజరు కాకపోవడంపై పునరావృతం కారాదన్నారు. ఈ సమావేశం ద్వారా జిల్లాలోని భారీ ఫ్యాక్టరీల భద్రతా ప్రమాణాలను మరింత పెంపొందించి, అత్యవసర పరిస్థితులలో సమర్థవంతమైన సేవలు ప్రధాన లక్ష్యంగా పనితీరు ఉండాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె. కృష్ణ మూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, డి ఐ సి జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిధర్ రామన్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, జిల్లా అగ్ని మాపక అధికారి ఎమ్. మార్టిన్ లూథరన్ కింగ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే వెంకటేశ్వర రావు, ఏపీ ఈ పి డి సి ఎల్ ఎస్ ఈ కె. తిలక్ కుమార్, సహాయ్ కార్మిక కమిషనర్ బి ఎస్ ఎమ్ వలీ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇతర శాఖల అధికారులు, వివిధ కంపెనీలకు చెందిన విజన్ డ్రగ్ ఎస్. అలీ, విశాఖ డెయిరీ %ఖ% . రవికుమార్, కెఎస్వి. హరీష్, శ్రావ్య షుగర్ యుకె. శ్రీ తేజ, గెయిల్ సీనియర్ అధికారి అభిషేక్ కుమార్, శు భోదయ కెమికల్స్ ఎ. భాను, టాగోర్ లేబొరేటరీస్ ఎస్. సుబ్బరాజు, ఐ ఓ సి కి చెందిన ఎమ్. భాస్కర్ రావు, ఆంధ్రా షుగర్ జి. రమేష్, ఆర్. నరేష్ రాజు, ఎస్ఎస్. సుబ్రహ్మణ్యం, ఎం. శ్రీనివాస్, ఆంధ్రా పేపర్ మిల్లు గోపినాథ్ దాస్, గ్రాసం పరిశ్రమలు విజయ్ కుమార్ రాజు, హెచ్‌పిసిఎల్ శివమ్ ఆనంద్, ఎపి ఐఐసి జూనియర్ మేనేజర్ వి. విజయ పాల్, సుభోదయ కెమికల్స్ కె. వెంకటబాబు సుమారు 60 కి పైగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 353 అర్జీలు




◆ నిర్ణీత గడువులో పరిష్కరించాలి: కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 13:**జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులు ఆదేశించారు. సోమ వారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగిన జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ షణ్మోహన్‌తో పాటు జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ. త్రినాథ్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. శ్రీధర్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వినతులను, అర్జీలను స్వీకరించిన అధికారులు వాటిని ఆయా శాఖల అధికారులకు పంపించి సమగ్ర విచారణ చేపట్టి తక్షణ పరిష్కారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించా ల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో బియ్యం కార్డుల మంజూరు, పేర్ల మార్పులు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి రికార్డులు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, పారిశు ధ్యం, డ్రైన్లు, కాలువల్లో పూడిక తొలగింపు, ఆటో డ్రైవర్ల సమస్యలు వంటి అంశాలకు సంబంధించిన మొత్తం 353 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. అలాగే కార్యక్రమానికి హాజరు కాలేని వారు తమ అర్జీలను %ఎవవనెశీ ఝఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని దరఖాస్తు స్థితి తెలుసుకోవాలంటే 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు పాల్గొన్నారు.


## పీజీఆర్ఎస్ కార్యక్రమం ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతుంది-ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి మండల తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతుందని, ప్రజలు ఉపయోగించుకోవాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. మీ కోసంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ డివిజన్ స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పీజీఆర్ఎస్ - మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ "పీజీఆర్ఎస్ - మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 9 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదారునికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.

ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "1100" మీ-కోసం కాల్ సెంటర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు, నమోదైన మీ అర్జీ ప్రస్తుత స్థితి తెలుసుకోవచ్చునని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ బోర్డులో పేర్లు మార్చిన రెవెన్యూ సిబ్బంది




**వై రామవరం, పెన్ పవర్,అక్టోబర్ 13 :** మండల తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులో పేర్లు మార్పు చేసినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

సమాచార హక్కు చట్టానికి 20 సంవత్సరాలు అనే శీర్షిక న పెన్ పవర్ దినపత్రికలో సోమవారం వెలువడిన కథనంపై రెవెన్యూ సిబ్బంది స్పందించి బోర్డులో గతంలో ఉన్న పేర్లు మార్పు చేసి ప్రస్తుతం ఉన్న అధికారుల పేర్లను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన మండల స్థాయి అధికారుల కార్యాలయాలలో ఆర్టిఐ బోర్డులో ఉన్న సమాచారాన్ని కచ్చితంగా అమలు చేయాలని పలువురు కోరుచున్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలి, నిర్వహించాలి

- 4 .70 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వ శ్వేత పత్రం విడుదల చేయాలి
- పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్వం ఇళ్ల కాలనీ లే కేటాయించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాసరావు డిమాండ్



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, అక్టోబర్ 13** పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలకు వైద్య సీట్లు అందుబాటులోకి వచ్చే విధంగా, సమ సమాజ నిర్మాణంలో పేద వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలని, నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లోఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వేల ,లక్షల కోట్ల రూపాయల విలువ చేసే భూములను, ఆస్తులను, నిధులను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తున్న. కుటమి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం మెడికల్ కళాశాలలను ఎందుకు నిర్మించలేకపోతుందన్నారు. ప్రైవేట్ రంగం కన్నా ప్రమాదకరమైంది పీ పిపీ విధానమని, ఈ విధానంలో పెట్టుబడులు ప్రభుత్వానివి పెత్తనం ప్రైవేటు వారిదని దేశంలో ,రాష్ట్రంలో ఎన్నో పూర్వ ప్రాజెక్టులు నిరూపించా యన్నారు. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలో మాల్ ప్రాక్టీస్యాస్ జరిగాయన్న దానిపై ఎన్టీఆర్ ఆరోగ్య యూనివర్సిటీ, సిబిఐ విచారణ జరిగిందని ఆ నివేదిక ను ప్రభుత్వం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. జగన్ హయాంలో ఆరు మెడికల్ కళాశాలలు నిర్మించారని ఆ పార్టీ చెప్తుండగా, కూటమి ప్రభుత్వంలో మిగిలిన 12 కాలేజీలను కట్టి పేద ప్రజల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు . ప్రభుత్వ రంగంలో 15,000 ఉండే సీటు, పి పిపీ విధానంలో పది లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తారని అయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగంలో మెడికల్ కళాశాలలను నిర్మిస్తూ ప్రభుత్వ ఆస్పత్రిలను అనుసంధానం చేయడం వల్ల సామాన్య ప్రజలకు వైద్యం అందదన్నారు రాష్ట్రంలో ప్రైవేట్ రంగాల్లో మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు మెడికల్ కళాశాల మెడిక వ్యతిరేకిస్తున్నాయని, ప్రభుత్వం పునర్ ఆలోచన చేయాలని , ప్రభుత్వమే నిర్మించాలని లేదంటే అఖిలపక్షాలతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ 15 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం 4.70 చలో లక్షల ఉద్యోగాలు కల్పించామని ప్రకటనలు చేయడాన్నీ ఖండించారు. ఇచ్చిన ఉద్యోగాల కల్పన పై శ్వేత పత్రం ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 15,500 డీఎస్సీ ఉపాధ్యాయులు తప్ప ఉద్యోగాలను కల్పించలేదని ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్లో 5000 మంది, టీసీఎస్ సంస్థలో 20 వేల మందిని ఉద్యోగాలను తీసేస్తే ,విశాఖలో ఐటీ సంస్థలకు భూములు దారా దత్తం చేస్తూ వేల ఉద్యోగాలు కల్పిస్తామనడం ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న ప్రయత్నాలని విమర్శించారు. గ్రామీణ ఉపాధి పథకంలో రాష్ట్రంలో 12 శాతం పని దినాలను పేదలు కోల్పోయిన ప్రభుత్వం మాట్లాడలేకపోతుందన్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు గతంలో ఇచ్చిన పునరావస ఇళ్ల కాలనీలను ఇవ్వాలని, నిధులు కేటాయించి రోడ్లు, మంచినీరు కల్పించాలన్నారు. పాత పునరావాస ప్రాజెక్టులను పక్కనపెట్టి మళ్లీ కొత్తగా పునరావాసం కోసం గిరిజన భూములను లాక్కునే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందన్నారు. పాత పునరావాస భూములను, కాలనీలను, ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారని ఆరోపించారు. గిరిజనుల తరఫున ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పోలవరం ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నట్లు అని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు టి .అరుణ్, పూర్ణిమ రాజు, పవన్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరామర్శ


**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు తండ్రి రామవరం గ్రామ సీనియర్ టిడిపి నాయకులు అడబాల ముసలయ్య (చంటి) అనారోగ్యంతో కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అక్టోబర్ 7వ తేదీ మృతి చెందారు. అడబాల వెంకటేశ్వరరావును పరామర్శించేందుకు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు జగ్గంపేట మండలం రామవరం గ్రామంలోని ఆయన స్వగృహానికి వస్తున్నారు. సోమవారం జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, ముసిరెడ్డి నాగేశ్వరరావు, గండేపల్లి ఎంపీపీ చల గళ్ళ దొరబాబు, జగ్గంపేట ఎమ్మార్వో రమేష్, పాఠంశెట్టి మురళీకృష్ణ, మంచికంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, కొప్పుల వీర్రాజు, డాక్టర్ ప్రసాద్, మీసాల చినబాబు, తాళ్లూరు మాజీ సర్పంచ్ ఒబ్బిణ్ణి వీరబాబు, శుద్ధ ఫ్యాక్టరీ సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి వీరంరెడ్డి కాశిబాబు, తూము కుమార్, తామరాడ మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్, గోనేడ సర్పంచ్ నీలం శ్రీనివాస్, రామవరం పంచాయతీ సెక్రటరీ పాల్, సచివాలయం సిబ్బంది, రావుల రాజా, గుర్రం మహాలక్ష్మి, అబ్బు, మరియు రామవరం గ్రామ ప్రజలు అడబాల చంటి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి వెంకటేశ్వరరావు, వారి



కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ర్యాలి గ్రామంలో శ్రీ సత్యదేవుని రథయాత్ర భక్తిశ్రద్ధలతో వైభవంగా

◆ అన్నపూర్ణాదేవి ఆలయం నుండి రథయాత్ర ప్రారంభం - భక్తుల సందడి

**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 13:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ సత్యదేవుని రథయాత్ర సోమవారం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద ఉన్న శ్రీ అన్నపూర్ణాదేవి ఆలయం నుండి రథయాత్ర ప్రారంభమై, గ్రామ వీధుల గుండా సాగింది. సత్యదేవుని దీక్ష ప్రచారంలో భాగంగా ఈ రథయాత్ర వివిధ గ్రామాలను సందర్శిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సందర్భంగా భక్తులు "జై సత్యదేవా" నినాదాలతో గగనతలం మార్మోగించారు. రథం పైన సత్యదేవుని విగ్రహాన్ని పూలతో, విద్యుద్దీపాలతో అలంకరించగా, గ్రామం అంతా ఆధ్యాత్మిక కాంతితో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో శివాలయం మాజీ చైర్మన్ గోగుల నాగేశ్వరరావు, సత్యదీక్ష ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణబాబు, సీనియర్ అసిస్టెంట్ రాంజీ, దాసర నరసింహమూర్తి, ప్రధాన అర్చకులు నరసింహమూర్తి, రథసారథి గౌతమ్, తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి రథయాత్రలో పాల్గొని దివ్య దర్శనం పొందారు. గ్రామ వీధులలో ప్రతిధ్వనించిన మంగళ వాయిద్యాలు, పూల వర్షం, నాదస్వర ధ్వనులతో వాతావరణం భక్తి మయమైంది.

సత్యదేవుని రథయాత్ర భక్తులలో సత్సంకల్పం, ఆధ్యాత్మిక చైతన్యం, విశ్వాస బలం పెంపొందించిందని పాల్గొన్న భక్తులు తెలిపారు. ర్యాలి గ్రామం అంతా సత్యదేవుని జయజయధ్వనులతో భక్తి పరవశంతో కళకళలాడింది.

## అర్జీల పరిష్కారం లో అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాలి

◆ కలెక్టర్ లో 137 అర్జీలు స్వీకరణ
◆ కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13 :**ప్రజలకు తమ సమస్యలను సులభంగా, సమయం వృధా కాకుండా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్న సంబంధిత అధికారుల వద్ద పరిష్కారం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రతి అర్జీ సంబంధిత శాఖాధికారుల సమగ్ర పరిశీలన చేసి వేగవంతంగా పరిష్కారం చూపించాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రతి అధికారి వ్యక్తిగత బాధ్యత (జవాబుదారీతనం) కలిగి ఉండడంముఖ్యం అన్నారు. పౌరులు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఏ సమయంలోనైనా తమ సమస్యలను తెలియచేయవచ్చునని తెలియ చేశారు. తూర్పుగోదావరి కలెక్టరేట్ లో సోమవారం ప్రజా గ్రీవెన్స్ రీడ్రెస్ సిస్టమ్ లో మొత్తం 137 అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. అందులో రెవెన్యూ 48, పంచాయత్ రాజ్ , గ్రామీణాభివృద్ధి 34, హెూమ్ 16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 8, శక్తి 5, మానవ వనరులు (పాఠశాల విద్య) 3, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం , పౌర సరఫరాలు 2, ఆరోగ్యం, వ్యవసాయం అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు.

వేమగిరి కి చెందిన అయితిరెడ్డి శ్రీనివాస్ 2022 లో అనారోగ్యం కారణంగా తాత్కాలిక 50 శాతం సదరం స్థానంలో శాశ్వత సదరం సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు.

కడియం గ్రామానికి చెందిన ఒకే రేషన్ కార్డు ను విడివిడిగా రేషన్ కార్డు జారీ చేయాలని కోరారు. మర్కొండపాడు కి చెందిన తుట్టగుంట చిరంజీవి 28 సంవత్సరాలుగా సర్వే నంబర్ 88 (ఎ.0.50 సెంట్లు) భూమి సాగు చేస్తున్నారని, భూమికి పట్టా జారీ చేయాలని, రీ-సర్వే నిర్వహించాలని అభ్యర్థించారు. రాజమహేంద్రవరం నేషనల్ హైవే రోడ్ పక్క శ్రీనివాస వైన్స్, శ్రీ వెంకటేశ్వర వైన్స్, స్కాచ్ బ్యారెల్ షాపులు 500 మీటర్ల నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నట్లు, అధిక ధరల మద్యం విక్రయిస్తూ పేదలకు ఆర్థిక నష్టం కలిగిస్తున్నారని బి.సి. సంఘ నాయకులు కోరారు. ఈ పీజీఆర్ఎస్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కే. భాస్కర్ రెడ్డి, ఎమ్. ఆర్. ఆర్. ప్రేమ్ కుమార్, పి. భాగ్యవతి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఎల్. అప్పలకొండ, నార్త్ జోన్ డీఎస్పీ శ్రీకాంత్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నటరాజ పాద సేవలో...





- నాట్యమే ప్రాణంగా...
- తెలుగు బుక్ అవార్డు గ్రహీత
- నృత్యశ్రీ నాగిరెడ్డి దుర్గాప్రసాద్

**అంబాజీపేట, పెన్ పవర్,అక్టోబరు13:**గ్రామీణ ప్రాంతాలలో సాంస్కృతిక కళలను పెంపొందించేందుకు నేటి బాలికలు కు సాంప్రదాయ నృత్య కళలను అలవర్చాలనే సంకల్పంతో శ్రీరామాంజనేయ డాన్స్ అకాడమీ విద్యార్థులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం. పొందారని గురువు నృత్యశ్రీ నాగిరెడ్డి దుర్గాప్రసాద్ తెలిపారు.
ఈనెల 15న అంతర్జాతీయ కూచిపూడి నృత్య దినోత్సవాన్ని బాలికలచే ఘనంగా నిర్వహిస్తామన్నారు.
నృత్యకళా వికాసం విద్యా సమతౌల్యం నాటికంటే నేటికే గతం కంటే ప్రస్తుతకాలంలో ఈ కూచిపూడి నృత్యకల పట్ల అమెత -మైన ఆసక్తి కలిగి చిన్నారులందరు నాట్య మయూరిలుగా మార్పు చెందుతున్నారు. కూచిపూడి నృత్య కళకు పట్టం గడుతున్నారు. అలాగేవారి విద్యా వికాశం తో వెలుగుటకు, మనసిక ఉల్లాసాన్ని కల్గించుటన నృత్యం అమృతతుల్యం పురాణాలు ఇతిహాస గ్రంథాలు వివరించి, భోధించే కల్పవృక్షం కూచిపూడి నృత్యం, చదువు, కళ్ళతో సాధించే విజయం నవ సమాజ సింహాసనం పై అదిష్టించడంతో సమం.
. ప్రస్తుతం ఒక ప్రముఖ కళాశాలతో తెలుగు అధ్యాపకునిగా విధి నిర్వహణ చేస్తూ, తుదిశ్వాస వరకు నృత్యాన్ని వీడని వైనం నాది అని దుర్గాప్రసాద్ అన్నారు
ఇటీవల
రాజమహేంద్రవరం కు చెందిన లాస్యప్రియ కూచిపూడి నృత్యనికేషన్ అధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ డాన్స్, మ్యూజిక్ ఫెస్టివల్ నందు ఈ అరుదైన అవకాశం లభించిందని, విద్యార్థులకు రికార్డులతో పాటు పిల్లలకి నాట్య బాల, నాట్య రాయంచ గురువు దుర్గాప్రసాద్ కు నాట్య కళా బ్రహ్మ పురస్కారాలును అందుకున్నామని తెలిపారు. గురువులు వీరికి నాటకం కూడా బ్రహ్మ పురస్కారాలను ప్రముఖులు, పూజ్యులైన పసుమర్తి శ్రీ నివాస శర్మ చేతులు మీదగా అందుకోవడం "ఆనందనీయం అని
తెల్పారు. ప్రదర్శనలే ప్రోత్సాహ సోపానాలు:- వీరు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రదర్శనలే చక్కని ప్రోత్సాహం అని ప్రముఖ క్షేత్రం అయిన అయినపల్లి, వాడపల్లి, అన్నవరం, అప్పనపల్లి, విజయవాడ వంటి దేవస్థానాల్లోను ప్రదర్శనలు ఇస్తూ ప్రశంసలు అందుకుంటున్నామని తెల్పారు. సుమారు 300 కు పైగా ప్రదర్శనలు చేసి ప్రశంసలు అందుకున్నారుని తెలిపారు.
లి పురస్కారాల పుష్పమాలికలు :-
వీరు చేస్తున్నటువంటి కూచిపూడి కళాకృషికి వివిధ సంస్థలు అందించిన పురస్కారాలు. 2018, హరిహర ఆర్ట్స్ అకాడమీ, కాకినాడ వారిచే "నృత్యశ్రీ" 2025, శ్రవణమాస నృత్యోత్సవం, జ్యోతి నృత్య కళానికేతన్ కాకినాడు వారిచే నాట్యసౌరి, 2025, నేషనల్ డ్యాన్స్ కి మ్యూజిక్, ఫెస్టివల్, రాజమండ్రి. "నాట్య కళా బ్రహ్మ పురస్కారా లు అందుకున్నారు.




## హుక్కుంపేట పంచాయతీ లోని కార్తికేయ నగర్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- పట్టించుకోని పంచాయతీ అధికారులు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 13**: రూరల్ మండలం, హుక్కుంపేట పంచాయతీ పరిధిలోని కార్తికేయ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గ్రామస్తులు గత రెండు నెలలుగా ఆపారిశుద్ధ్యం, మురుగు నీళ్ల మధ్య ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ నెలకొన్న ఆద్వాన పరిస్థితులు, ముఖ్యంగా డ్రెయిన్ల లో నిలిచిపోయిన మురుగునీరు, దోమల స్వైర విహారం కారణంగా ప్రజలు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య వంటి భయంకర రోగాల బారిన పడుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ?గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడం తో రోడ్లపైకి, వీధుల్లోకి మురుగు నీరు పారుతోంది. కలుషితమైన నీరు వీధుల్లో నిలిచిపోవడంతో చుట్టూ దోమలు స్వైర విహారం తో కాలనీ వాదులు తీవ్రంగా బాధపడుతున్నారు. ఆ దారిలో వెళ్లాలంటే దుర్గంధాన్ని భరిస్తూన్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?ఈ మురుగు నీరు బయటకు పోయేందుకు ఔట్ లెట్ లేక చాలా రోజుల పాటువీధుల్లోనే నిల్వ ఉండి స్థానికులకు అనేక అంటూ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానిక మహిళలు వైద్యలు , ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలలుగా సంబంధిత పంచాయతీ కార్యదర్శికి, సిబ్బందికి ఫిర్యాదు చేస్తున్నప్పటికీ చెవిటివాని చెవిలో శంఖం ఊదినట్టు గా పంచాయతీ అధికారులు, యంత్రాంగం పట్టించుకోవడం లేదని స్థానిక మహిళలు, ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక కూటమి నాయకుల దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ ఆ నాయకులు కూడా ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా సామాన్యుల రోడ్లు, వీధులు మురికి' కూపాలు గా మారగా, నాయకులు ,పెద్దలు నివసించే ప్రాంతాలు మాత్రం వీధులన్నీ పరిశుభ్రంగా ఉన్నాయని, తాము పంచాయతీకి పన్నులు చెల్లిస్తున్నామని తమ పట్ల తమ తమ ప్రాంత సమస్యలు పరిష్కరించడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.
ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినప్పటికీ పంచాయతీ అధికారులలో మార్పు లేదని అసహనం వ్యక్తం చేశారు.?
?కార్తికేయ నగర్‌లో డ్రైనేజీ సమస్యకు కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, అవినీతి కూడా ఒక కారణం అని తెలుస్తోంది. గతంలో మేజర్ డ్రైనేజీ నిర్మాణానికి కాంట్రాక్ట్ ఇచ్చినా, కేవలం మైనర్ డ్రైనేజీ మాత్రమే నిర్మాణం చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదేకాలనీ లో ఇటీవల కట్టిన కాలువ కూలిపోవడం నాసిరకం పనులకు నిదర్శనమని స్థానికులు గుర్తు చేస్తున్నారు.
పరిస్థితిని చక్కదిద్దకుండా, ప్రజల కష్టాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ అధికార యంత్రాంగం, నాయకులు తక్షణం స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. వచ్చే వారం కల్లా మరమ్మత్తులు చేపట్టకపోతే ఉద్యమాన్ని ప్రారంభిస్తారని స్థానికులు మహిళలు హెచ్చరిస్తున్నారు.

## కల్తీ మద్యం స్కాం పై సిబిఐ విచారణ జరిపించాలి

- కల్తీ మద్యం అమ్మకాలు అరికట్టాలి
- ఎమ్మార్పీ రేట్లు కంటే అధిక ధరలకు అమ్ముతున్న సిండికేట్లు
- మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో ఆందోళన





**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబర్ 13 :** రాష్ట్రంలో కుటీర పరిశ్రమగా సాగుతున్న కల్తీ మద్యం తయారీ, అమ్మకాలపై సీబీఐ తో విచారణ జరిపించాలని రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కల్తీ మద్యం అరికట్టాలని కోరుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కటారి నగర్ రామాలయం సెంటర్ కు చేరుకుని పార్టీ శ్రేణులు మానవహారం నిర్వహించి,రాస్తారోకో చేశారు. నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలు బలి మా కొద్దు బాబు మాకొద్దు, ఎన్ బ్రాండ్ మాకొద్దు బాబు, నాణ్యమైన మద్యం కాదు కాదు
నకిలీ మద్యం , కుటీర పరిశ్రమలు నకిలీ మద్యం తయారీ కేంద్రాలు అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి పార్టీ మహిళా నాయకులు మద్యాభిషేకం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు.
స్థానిక ప్రకాష్ నగర్ లో ఉన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ కు వినతిపత్రం అందించారు.
ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజల ప్రాణాలను తీస్తున్న కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలని కోరారు. కల్తీ మద్యం కేసులో అరెస్టు అయిన వ్యక్తికి 2024 అసెంబ్లీ ఎన్నికలలో తంబాలపల్లి నియోజకవర్గం అభ్యర్థిగా టిడిపి టికెట్ ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అతని గెలుపు కోసం కోట్లాది రూపాయలు నిధులు ఖర్చు చేశారని విమర్శించారు. ఇప్పుడు సిగ్గు లేకుండా వైసిపి పార్టీ కోవర్ట్ లని అంటారా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారని, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేస్తున్నారని వారంతా వైసిపి కోవర్టులా అని ప్రశ్నించారు. నకిలీ మద్యంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేసిందని, వెనక ఉన్న సూత్రధారులు, పాత్రధారులను నిగ్గు తేల్చాలని కోరారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో మద్యం సిండికేట్లు ఎమ్మార్పీ రేట్లు కంటే షాపులు నుంచే వసూళ్లు చేస్తు పేదల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. నకిలీ మద్యం తాగి మృతి చెందిన, అనారోగ్యం పాలైన వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13**: రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఘనంగా జరిగాయి. నియోజవర్గ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ ధర్మ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, పాలచర్ల నాగేంద్ర చౌదరి ముఖ్య అతిథిగా హాజరై స్వయం సేవకులకు ఉత్సాహాన్ని నింపే దేశం కోసం ధర్మం కోసం ఆర్ఎస్ఎస్ అంటూ ఉత్తేజ భరిత మాటలతో ప్రసంగం చేశారు. రానున్న రోజుల్లో జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో స్వయం సేవకులను, కుల బేధం లేకుండా ఒకటే కులం హిందూ కులం అన్న భావంతో ప్రతి ఊరు నుంచి కూడా అధిక సంఖ్యలో దేశానికి ధర్మానికి సేవ చేసే వారిని తీసుకువచ్చి ఆర్ఎస్ఎస్ లో జాయిన్ చేస్తామని ఆర్ఎస్ఎస్ సేవలు ప్రతి పల్లెటూర్లు కూడా ఇంటింటికి ప్రచారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సుబ్రహ్మణ్యం, కోరుమిల్లి నాగేశ్వరరావు, నాగం శ్రీనివాస్, వి.రాఘవరావు, బండారు అనిల్ కుమార్, గంగ శివ నారాయణ, ఆర్ఎస్ఎస్ సేవకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 13:** జగ్గంపేట కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. ఈ వారం జగ్గంపేట గ్రామానికి చెందిన సాయిరాం స్టీల్స్ అధినేత గుణ్ణం వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో
ఈ కార్యక్రమంలోఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మండపాక అప్పన్న దొర, దాపర్తి సీతారామయ్య, మారిశెట్టి రాధా, మారిశెట్టి గంగ, దేగల సత్తిబాబు, ఎండి కాజా, బద్ది సురేష్, దుర్గపు ప్రకాష్, బోండావీర సత్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎస్సై డి. రామ్ కుమార్



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 13:**ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా టపాకాయలు విక్రయిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో సీతానగరం మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇంటి వద్ద కానీ దుకాణ షాపుల్లో కానీ ఫైర్ క్రాకర్స్ నిల్వలుఉంచినా, లేదా విక్రయించిన కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధనల విరుద్ధంగా ఎవరైనా దుకాణాలు ఏర్పాటు చేసి బాణసంచాలు విక్రయిస్తే అటువంటి వారి మీదచట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై తెలిపారు.

# గొట్టిపాటికి కలిసి రాని కాలం

**విజయవాడ,అక్టోబరు 12 పెన్ పవర్:** కొందరు మంత్రుల తీరుతో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సీఎం ఫైర్ అయినట్లు సమాచారం. ముఖ్యంగా విద్యుత్ శాఖపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లుతెలుస్తోంది. ఇటీవల చార్జీలు తగ్గించిన సంగతి తెలిసిందే. ట్రూ డౌన్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం చార్జీలను తగ్గించింది. చార్జీలు తగ్గించడం ఉమ్మడి ఏపీలో ఇదే తొలిసారి. కానీ దీనిపై విద్యుత్ శాఖ ప్రజల్లోకి బలంగావెళ్లకపోవడంపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున చార్జీలు తగ్గిస్తే ప్రచారం చేసుకోకపోతే ఎలా అంటూ క్యాబినెట్ సమావేశంలో చంద్రబాబు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదుష్ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను చంద్రబాబు మందలించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి మంత్రుల వ్యవహార శైలి చర్చకు వస్తోంది.కొంతమంది మంత్రులకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరుగుతోంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు మాత్రమే అవుతోంది. సాధారణంగా మంత్రివర్గ విస్తరణ అనేది రెండేళ్లకు ఒకసారి జరుపుతారు. గత వైసిపి ప్రభుత్వం అయితే అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తరువాత విస్తరణ చేపట్టింది. కానీ చంద్రబాబు సర్కార్లో అధికారంలోకి వచ్చిన మూడు నెలల తరువాత నుంచి వింత ప్రచారం జరిగింది. మంత్రుల మార్పుఉంటుందన్నది దాని సారాంశం. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.అయితే తాజాగా విద్యుత్ చార్జీలకు సంబంధించి ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమయ్యా మన అసంతృప్తి చంద్రబాబులో కనిపిస్తోంది. దీనిపైసంబంధిత మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే క్యాబినెట్ సమావేశం జరిగిన ప్రతిసారి ఇటువంటి ప్రచారం జరగడం సర్వసాధారణంగా మారింది. ఇందులో ఎంతమాత్రం నిజం లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, కోస్తా, రాయలసీమ జిల్లాల నుంచి నలుగురు మంత్రులపై వేటు అని ఎప్పటినుంచో ప్రచారం సాగిస్తున్నారు. కానీ ప్రభుత్వంమాత్రం అటువంటి చర్యలకు దిగలేదు. ఇప్పుడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పై వేటు అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే రాజకీయంగా ఆయన బలమైన నేత. ఆయనపై ఎటువంటి చర్యలుతీసుకునే అవకాశమే లేదని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# పాలిటిక్స్ కి రాయపాటి ఫ్యామిలీ దూరం

**గుంటూరు,అక్టోబరు 12 పెన్ పవర్:** రాజకీయంగా ఒక వెలుగు వెలిగిన చాలా కుటుంబాలు తర్వాత కనుమరుగయ్యాయి. అటువంటి జాబితాలో చాలా కుటుంబాలు ఉన్నాయి. అయితే గుంటూరు జిల్లాలో తనకంటూ రాజకీయం చేసిన రాయపాటికుటుంబం ఇప్పుడు.. స్వచ్ఛంద విరమణ చేయాల్సి వచ్చింది. ఆ పరిస్థితులు దాపురించాయి. చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజ్యసభలో అడుగుపెట్టారు రాయపాటి సాంబశివరావు. తెలుగుదేశంప్రభంజనంలో సైతం ఆయన గెలిచిన సందర్భాలు ఉన్నాయి. అయితే రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లోకి వెళ్ళింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో టిడిపిలోకి వచ్చారు రాయపాటి. ఒకసారి ఆ పార్టీఅభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. రెండోసారి పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఎన్నికల్లో ఆయనకు కానీ.. కుటుంబానికి కానీ ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వలేదు చంద్రబాబు. దీంతో ఎన్నికలకు ముందు రాయపాటి కుమారుడుటిడిపి నాయకత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చినా ఆ కుటుంబానికి ఎటువంటి ప్రాధాన్యం లేకుండా పోయింది. అందుకే ఆ కుటుంబం పూర్తిగా రాజకీయాలనుంచి వైదొలగాలని నిర్ణయంతీసుకున్నట్లు తెలుస్తోంది.1982లో తెలుగుదేశం పార్టీ ( ఆవిర్భవించింది. ఆ సమయంలో యువజన కాంగ్రెస్ లో ఉన్నారు రాయపాటి సాంబశివరావు. కమ్మ సామాజిక వర్గం నేత కావడంతో ఆయనను గుర్తించింది కాంగ్రెస్ పార్టీ. తొలిసారిగా రాజ్యసభకు నామినేట్ చేసింది. అప్పుడు ఆయన వయసు కేవలం 39 సంవత్సరాలు మాత్రమే. అటు తరువాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నేతగా ఎదిగారు రాయపాటి. 1996, 1998, 2004,2009లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా గెలిచారు. 2014లో టిడిపి తరపున పోటీ చేసి మరోసారి పార్లమెంట్ సభ్యులు అయ్యారు. 2019లో టిడిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో తనతో పాటు తనకుమారులను పోటీ చేయించాలని చూశారు. కానీ మారిన సమీకరణ నేపథ్యంలో చంద్రబాబు చాన్స్ ఇవ్వలేదు. 2024 ఎన్నికల్లో రాయపాటి సాంబశివరావు నరసారావు పేట పార్లమెంట్ సీటును ఆశించారు. గుంటూరునుంచి కూడా అవకాశం కోరారు. కుమారుడు రంగారావుకు సత్తెనపల్లి టికెట్ అడిగారు. కానీ సత్తెనపల్లి నుంచి మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కు ఛాన్స్ దక్కింది. గుంటూరు నుంచి పారిశ్రామికవేత్త పెమ్మసానిచంద్రశేఖర్ కు అవకాశం ఇచ్చారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలకు అవకాశం ఇచ్చారు. దీంతో రాయపాటి కుమారుడు రంగారావు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. తెలుగుదేశం పార్టీకిరాజీనామా చేశారు. అయితే ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతోంది. కానీ ఇంతవరకు రాయపాటి సాంబశివరావుకు ఎటువంటి పిలుపు లేదు. దీంతో రాజకీయాలనుంచి నిష్క్రమించడమే మేలని ఆకుటుంబం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి వారి నిర్ణయం ఎలా ఉంటుందో?

# గ్రామ పంచాయితీల్లో భారీగా మార్పులు
# 4 గ్రేడ్లుగా పంచాయితీలు

**కాకినాడ, అక్టోబరు 13, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థ రద్దుతో పాటు.. గ్రామ పరిపాలనా వ్యవస్థలో పలు నూతన సంస్కరణలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉప ముఖ్యమంత్రిపవన్ కల్యాణ్ సూచన మేరకు రూపొందించిన ఈ సంస్కరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇకపై గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా మార్చనున్నారు. దీని వల్ల పంచాయతీల్లో కొలువులుకూడా పెరగనున్నాయి. గ్రామ కార్యదర్శి హోదాను కూడా పెంచనున్నారు. ఆ వివరాలు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీలను బలోపేతం చేసేందుకు.. వాటికి పూర్వ వైభవంతీసుకువచ్చేందుకు సంపూర్ణ సంస్కరణలు అమలు చేసేందుకు సిద్ధమయ్యింది. పునర్వ్యవస్థీకరణతో గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా గ్రామపంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసింది. దీంతో 7,244 క్లస్టర్ల స్థానంలో ఉన్న 13,351 గ్రామ పంచాయతీలు.. ఇక మీదట ఇకపై స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా వ్యవహరిస్తాయి. గ్రామ పంచాయతీలనునాలుగు గ్రేడ్లుగా పునర్ వ్యవస్థీకరించేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటితో పాటు అనేక సంస్కరణలు చేయగా.. ఏపీ కేబినెట్ వీటికి ఆమోదం తెలిపింది.నాలుగు గ్రేడ్లుగా గ్రామ పంచాయతీలనువిభజించాలని భావించిన ప్రభుత్వం.. 10 వేలు జనాభా దాటిన పంచాయతీలను రూర్బన్ పంచాయతీలుగా గుర్తించింది. వీటిల్లో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి.. వాటిని రూర్బన్ పంచాయతీలుగారూపొందించనున్నారు. అలానే గ్రామ కార్యదర్శి హోదాను.. పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ)గా మారుస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు పంచాయతీరాజ్‌లో ప్రత్యేకంగా ఐటీ విభాగం ఏర్పాటుచేసేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.కొత్తగా తీసుకువచ్చిన సంస్కరణల ప్రకారం, గ్రామ పంచాయతీలను స్పెషల్, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 అనే నాలుగు రకాలుగా వర్గీకరిస్తారు. పట్టణాలకు సమీపంలో..మైదాన ప్రాంతాల్లో ఉండి.. కనీసం 10,000 జనాభా కలిగి ఉండి.. కోటి రూపాయల ఆదాయం ఉన్న పంచాయతీలను ఇక మీదట రూరల్ అర్బన్ పంచాయతీలుగా పరిగణిస్తారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో5,000 జనాభా ఉన్న పంచాయతీలు కూడా ఈ కోవలోకి వస్తాయి. ఈ రూరల్ అర్బన్ పంచాయతీలు.. పురపాలికల మాదిరిగానే పాలనను కొనసాగిస్తాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 359 పంచాయతీలు ఈపరిధిలోకి వస్తాయి.గ్రేడ్ 1 కిందకు వచ్చే పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న 359 మంది కార్యదర్శుల వేతనాల పెంపుతోపాటుగా వారికి డిప్యూటీ ఎంపీడీఓ హోదా కల్పించారు. వీరిని రూర్బన్ పంచాయతీల్లో నియమించనున్నారు.అలాగే, 359 మంది జూనియర్ అసిస్టెంట్లకు.. సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇచ్చి రూర్బన్ గ్రేడ్ పంచాయతీల్లో నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనితో పాటు పంచాయతీ రాజ్ శాఖలో ప్రత్యేక ఐటీ

విభాగం ఏర్పాటు చేయనున్నారు.ఈ కొత్త వ్యవస్థతో పంచాయతీల్లో ఉద్యోగాల సంఖ్య భారీగా పెరుగుతుందని భావిస్తున్నారు. గతంలో గ్రామ పంచాయతీల్లో కేవలం సర్పంచి, కార్యదర్శి, గుమస్తా, పారిశుద్ధ్య కార్మికులుమాత్రమే ఉండేవారు. ఇప్పుడు ప్రతి పంచాయతీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అటెండర్లు, స్వీపర్లు, క్లర్క్/బిల్ కలెక్టర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వాచ్‌మెన్, స్కావెంజర్లు, ఎలక్ట్రీషియన్/ఫిట్టర్ వంటి ఉద్యోగాలు కూడా రానున్నాయి.అలానే కాంట్రాక్ట్ బేస్డ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నుంచే చెల్లించాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్న డిప్యూటీ సీఎంపవన్ సూచనల మేరకు రూపొందించిన ఈ సంస్కరణలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# కూటమిలో మద్యం ప్రకంపనలు

**తిరుపతి,అక్టోబరు 12 పెన్ పవర్:** ఏపీలో నకిలీ మద్యం ప్రకంపనలు సృష్టించింది. చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం శిబిరం వెలుగులోకి వచ్చింది. ఎక్సైజ్ అధికారుల తనిఖీలో బయటపడింది. ఈ నకిలీ మద్యం తయారీలోసంబంధం ఉన్నట్టు ఆరోపణలు రావడంతో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయ చంద్రారెడ్డి పై పార్టీ వేటు వేసింది. మరో నేతపై కూడా టిడిపి హై కమాండ్ చర్యలు తీసుకుంది. అయితే దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారఅస్త్రంగా మార్చుకుంది. అయితే నకిలీ మద్యం పై ఆరోపణలు వచ్చిన వెంటనే తాము చర్యలు తీసుకున్నామని.. ఈ నిందితులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో ముందస్తు ఒప్పందం కుదిరింది అన్న అనుమానాలుఉన్నాయి. అయితే ఇవేవీ పట్టించుకోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అదే పనిగా ప్రచారం చేస్తోంది. అయితే దీనిపై కేవలం టిడిపి నేతలు కౌంటర్ ఇస్తున్నారు. బిజెపితో పాటు జనసేన నేతలు స్పందించకపోవడం కూటమిలోఉన్న గ్యాప్ ను తెలియజేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే నడిచింది. ఇది ఉమ్మడి ప్రభుత్వం కావడంతో ఏ పార్టీపై రాజకీయంగా విమర్శలు వచ్చినా.. తిప్పికొట్టాల్సిన అవసరం మూడు పార్టీలపై ఉంది. గతంలో చాలా పరిణామాల విషయంలో మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు సాగాయి. కానీ ఇప్పుడు నకిలీ మద్యం వ్యవహారంలో మాత్రం తెలుగుదేశం పార్టీని టార్గెట్‌చేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ దానిని అడ్డుకోవడంలో కేవలం తెలుగుదేశం మాత్రమే ముందుంటోంది. ఈ విషయంలో బిజెపితో పాటు జనసేన నేతలు పెద్దగా కలుగజేసుకోవడం లేదు. దీనిని ఛాన్స్ గా తీసుకుంటోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అదే పనిగా టిడిపి పై వ్యతిరేక ప్రచారం చేస్తోంది కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీతోసమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచిస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. కూటమిలో తాము ఉన్నామన్న విషయాన్ని మూడు పార్టీలు మరిచిపోతున్నాయి. ఆ పార్టీపై ఆరోపణలు వచ్చాయికదా.. తామెందుకు స్పందించాలన్న రీతిలో జనసేనతో పాటు బిజెపి నేతలు ఉన్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో టిడిపి నేతల పేర్లు బయటకు వచ్చాయి. వారిపై చర్యలు తీసుకుంది పార్టీ నాయకత్వం. గత వైసిపిప్రభుత్వం వ్యవహరించిన తీరుకు భిన్నంగా చంద్రబాబు ముందుగానే చర్యలకు ఉపక్రమించారు. కానీ ఎందుకో ఈ విషయంలో జనసేనతో పాటు బిజెపి నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటోంది తెలుగుదేశం పార్టీ. ఇలానేముందుకు సాగితే కూటమిలో ఇబ్బందికర పరిస్థితులు రావడం ఖాయం.



రిమాండ్ రిపోర్ట్ లో సంచలన విషయాలునకిలీ మద్యం కేసు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు పోలీసులు. కల్తీ మద్యం కేసులో కింగ్ పిన్ జనార్ధన్ రావు 2012 నుండి లిక్కర్ వ్యాపారం ప్రారంభించారు. %ూచీ=% బార్ ను నిర్వహిస్తున్నారు.లాభాలు వస్తున్న సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో హైవే మీద ఉన్న %ూచీ=% బార్ ఇతర ప్రదేశానికి మార్చారు. వ్యాపారంలో పోటీ పెరగడం, దీనికి కరోనా తోడవడంతో 2021 వరకు తీవ్ర ఆర్థిక ఇబ్బందులుపడ్డారు. 2021 నుండి నకిలీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించారు.మొట్టమొదటిగా హైదరాబాద్ నిజాంపేటలో ఒక గది అద్దెకి తీసుకొని కల్తీ మద్యం తయారీ చేశారు. మద్యాన్ని 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాలో నింపి..నకిలీ ఇన్వాయిస్ లతో విజయవాడ ఇబ్రహీంపట్నం పంపించే వాడు. అక్రమ మద్యం డబ్బాలపై ఫినాయిల్ స్టిక్కర్ వేసి ఆర్టీసీ కొరియర్ ద్వారా ఇబ్రహీంపట్నం చేరవేసే వాడు. ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యం ఉన్నా ఎటువంటిఅనుమానం తలెత్తేది కాదు. కేసులో %ూా%5 నిందితుడు హాజీ దాన్ని రిసీవ్ చేసుకునే వాడు. ఈ అక్రమ మద్యాన్ని లీటర్ బాటిల్ లో తన బార్ లో లూస్ విక్రయాలు చేయటం వల్ల పెద్దగా అనుమానం కలగలేదని రిమాండ్‌రిపోర్టులో పొందుపరిచారు.2022లో %జు% 7 పేరుతో మరో ఆరుగురితో కలిసి హైదరాబాద్ లో మరో కొత్త బార్ ప్రారంభించాడు జనార్ధన్. అక్కడి నుండి 35 లీటర్ల బాటిల్స్ లో అక్రమ మద్యం తీసుకొచ్చి ఇబ్రహీంపట్నం%ూచీ=% బార్ లో అమ్మడం జరిగింది. 2023 జనవరిలో ఆరుగురు భాగస్వాములతో కలిసి గోవా వెళ్లాడు జనార్ధన్ రావు.గోవాలో తెలుగు వ్యక్తి (ఈ కేసులో %ూా%3) బాలాజీ లిక్కర్ స్టోర్ లో జనార్ధన్ కు పరిచయంఏర్పడింది. అప్పటి నుండి ఇద్దరూ రెగ్యులర్ టచ్ లో ఉన్నారు. ఏపీ లో లిక్కర్ ధరలు ఎక్కువగా ఉండడంతో గోవా నుండి ఖరీదైన లిక్కర్ బ్రాండ్ కొనుగోలు చేస్తున్నారని జనార్ధన్ కు చెప్పాడు బాలాజీ. గోవాలోదొరుకుతున్న ఖరీదైన మద్యం మాదిరి నకిలీ మద్యాన్ని ఏపీకి పంపిస్తానని జనార్ధన్ కు ప్రతిపాదించాడు బాలాజీ.డిస్టలరీస్ తో బాలాజీకున్న పరిచయాలతో క్యారమిల్, స్పిరిట్ ఇతర ముడి పదార్థాలు పంపగా 2023నుండి ఇబ్రహీంపట్నం %ూచీ=% బార్ లో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. 2023 ఏప్రిల్ నుండి కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించాడు జనార్ధన్ రావు. నకిలీ లేబుల్స్ కేసులో %ూా%4గా ఉన్న రవి హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు. బాటిల్స్ మూతలు హైదరాబాద్ నుండి సరఫరా చేశాడు దారబోయిన ప్రసాద్.బెంగుళూరు, ముంబై, ఢిల్లీ నుండి ఏపీకి జనార్ధన్ కు ఐరిష్ వ్యాన్ లో సరఫరా చేశాడు బాలాజీ. %ూచీ= %బార్ లో ఒకరోజు ఉండి కల్తీ మద్యం కోసం మిశ్రమం తయారు చేశాడు బాలాజీ. తర్వాత మిశ్రమం సాయంతో జనార్ధన్ రావు సోదరుడు జగన్ మోహన్ మంజీర విస్కీ, కేరళ మార్ట్ విస్కీ, ఓల్డ్ అడ్మినరల్, క్లాసిక్ బ్లూ వంటి కల్తీ మద్యం తయారు చేశాడు.మొదట కల్తీ మద్యం బాటిల్స్ %ూచీ=% బార్ లో నే విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్ పై 40 రూపాయలు లాభం గడించాన జనార్ధన్ రావు. 2024 ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతోబాలాజీ స్పిరిట్ సరఫరా చేయలేదు. కొత్తగా ప్రైవేట్ మద్యం దుకాణాలు తెరవడంతో కల్తీ మద్యం కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిపివేశాడు జనార్ధన్ రావు. తంబళపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డికిజనార్ధన్ రావు స్నేహితుడు. టీడీపీ నేత జయచంద్రారెడ్డి అనుచరుడు సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్ వైన్ షాపులు కొనుగోలు చేశారు. ములకలచెరువుకు చెందిన బాలగిరి సిద్దా ద్వారా రాజేష్,సురేంద్రతో స్నేహం చేశాడు జనార్ధన్ రావు. వారికి మద్యం వ్యాపారంలో అనుభవం లేకపోవడంతో వ్యాపారంలో నష్టం చవిచూశారు. దాంతో షాపులు జనార్ధనరావు పర్యవేక్షణ చేయమన్నారు.2025 మే, జూన్ లోములకలచెరువులో కల్తీ మద్యం తయారీ ప్రారంభించాడు జనార్ధన్ రావు. అదే సమయంలో ఇబ్రహీంపట్నంలో కూడా కల్తీ మద్యం తయారీ వ్యాపారం ప్రారంభించి విక్రయాలు జరిపాడు. జయచంద్రారెడ్డి ఆఫ్రికాలో ఉన్నాడనితెలిసి అక్కడికి గత నెల 25న వెళ్ళాడు జనార్ధన్ రావు. ఆఫ్రికాలోని రువాండలో జనార్ధన్ ఉన్న సమయంలో ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యం తయారీపై దాడులు నిర్వహించారు. అది తెలుసుకునిజనార్ధన్ ఇండియాకు వచ్చాడు" అని రిపోర్టులో పొందుపరిచారు.

# పత్తి పొలాల్లో దొంగలు పడ్డారు

**కర్నూలు ,అక్టోబరు 13 పెన్ పవర్:**
పంట పొలాలు బాగా పూసి, పత్తి కాయలు తెల్లగా మారుతుంటే%ౌ% కొందరికి ఆ పంటను చూసి అసూయ పుడుతుంది. అందుకే చాలా మంది రైతులు దిష్టిబొమ్మలు పెట్టి పంటను కాపాడుకుంటారు.కానీ కర్నూల్‌జిల్లాలోని కోసగి ఊరికి చెందిన రైతు కోసిగయ్యకు ఆ అవకాశం కూడా లేకపోయింది. ఎకరం 50 సెంట్ల భూమిలో పత్తి వేసి, దానికి పెట్టుబడి కింద లక్షా యాభై వేలు ఖర్చు చేశాడు. మంచి పంట వచ్చింది. అప్పులు తీరిపోతాయని, కొంత ఊపిరి పీల్చుకుంటానని అనుకున్నాడు. ముందు రోజు వెళ్లి పండిన పంట చూసుకుని.. ఇక కోయిద్దాం అని కూలోళ్లను కూడా మాట్లాడుకున్నాయి. తెల్లారి వెళ్లి చూస్తే చేనులో పత్తి అంతామాయమైంది మొత్తం పత్తిని ఎవరో రాత్రికి రాత్రే దోచుకుపోయారు.ఇంట్లో అందరం కష్టపడి పంట వేసాం. వానలతో కొంత నష్టం వచ్చినా, చివరికి బాగానే పండింది. కానీ రాత్రికి రాత్రే 15 క్వింటాళ్ల పత్తి దోచుకుపోయారు.ఇప్పుడు ఏం చేయాలో అర్థం కావట్లేదు" అంటూ బాధపడుతున్నాడు కోసిగయ్య.ఇలా దొంగతనాలు పెరగడంతో, రైతులు ఇప్పుడు పంటకావలికి కూడా సీసీ కెమెరాలు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఇక మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాపాడుకోవడమే కాదు.. ఇప్పుడు పంటను కూడా కాపాడుకోవడం రైతులకు కొత్త సవాలుగా మారింది.ఇంత పెద్ద ఎత్తున పత్తి బస్తాలు దొంగతనం అవుతుంటే, తప్పక సీసీ కెమెరాలు ఏదో చోట పడతాయి. ఆ దొంగలను పట్టుకుని పంట రైతుకి తిరిగి ఇచ్చినా కోసిగయ్యకు కొంత ఊరట దొరుకుతుంది.

# 15 నెలల్లో ఏడు ప్లాంట్లు.. కంపెనీలను ఆకర్షిస్తున్న జిల్లా..

**కర్నూలు ,అక్టోబరు 13 పెన్ పవర్:**
ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తిచూపుతున్నాయి. ఈ క్రమంలోనే గత 15 నెలల కాలంలో ఏపీలో 12 వేలకోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థ ముందుకు వచ్చాయి. తాజాగా కర్నూలు జిల్లాలోరిలయన్స్ సంస్థ రూ.1700 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోనే ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు కానుండటం విశేషం.ఏపీలోని యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలుసంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గత 15 నెలల కాలంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలోకి రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు లెక్కలు చెప్తున్నాయి. ఏపీలో 12 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. ఇందులో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కర్నూలు జిల్లాలో రూ.1700 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనుంది.మరోవైపు ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాలోఎక్కువగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. ఈ 15 నెలల కాలంలో ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు కర్నూలులోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభం కావటం విశేషం. ఇటు హైదరాబాద్, అటుబెంగళూరుకు సమాన దూరంలో ఉండటం కర్నూలు జిల్లాకు కలిసి వస్తోంది. కర్నూలు నుంచి హైదరాబాద్ రోడ్డు మార్గంలో రావాలంటే మూడు గంటలు సమయం పడుతుంది. అలాగే కర్నూలు నుంచి బెంగళూరుకు రోడ్డుమార్గంలో వెళ్లాలంటే ఐదు గంటలు పడుతుంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లావైపు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. రోడ్డు మార్గం ద్వారా ఉత్పత్తుల రవాణా సులభంగా, వేగంగా జరపవచ్చనే ఆలోచనతో కర్నూలు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది.కర్నూలు జిల్లాలోని ఓర్వకల్‌లో సాఫ్ట్ డ్రింక్స్, పండ్ల రసాల ప్లాంట్ ఏర్పాటు చేయాలనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాదనను ఏపీ కేబినెట్‌ఇటీవల ఆమోదించింది. ఈ ప్లాంట్‌ను దాదాపు రూ.1,700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 1,200 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. పశువుల దాణా, గోతాములతయారీలో ప్రముఖ సంస్థ ఒకటి గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 11 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ కంపెనీ దాదాపు రూ. 450 కోట్లతో ఈ ప్లాంట్లు ఏర్పాటుచేయనుంది.కుప్పం నియోజకవర్గంలో రూ.250 కోట్లతో మహిళా స్వయం సహాయక బృందం పాడి, పశువుల దాణా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. అలాగే కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో రూ.430 కోట్లతోమదర్ డెయిరీ పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే ఏస్ ఇంటర్నేషనల్ రూ.750 కోట్లతో కుప్పం నియోజకవర్గంలో భారీ డెయిరీని ఏర్పాటు చేస్తోంది.మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీకి భారీగా

పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. పామాయిల్ తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి రూ.250 కోట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిఫైనరీ ఏర్పాటు చేయనుందనివెల్లడించారు. ఏబీఎస్ ప్రోటీన్స్ అనే సంస్థ రూ.400 కోట్లతో ఏపీలో చికెన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిందని వెల్లడించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లోక వేయి కోట్లుపెట్టుబడులు రాబట్టినట్లు మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు.

## ధోనీ, గైక్వాడ్, ఫ్లెమింగ్ మీటింగ్.. చెన్నై సూపర్ కింగ్స్ రిలీజ్ చేయబోయే ప్లేయర్స్ వీరే



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు చెన్నై సూపర్ కింగ్స్ రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై దృష్టి పెట్టింది. రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను చర్చించడానికి త్వరలో మహేంద్ర సింగ్ ధోనీతో ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ త్వరలో సమావేశం కానున్నారు. రిటైన్ చేసుకునే ఆటగాళ్లపై ఈ ముగ్గురూ చర్చించనుండగా.. తుది నిర్ణయం చెన్నై సూపర్ కింగ్స్ క్రికెట్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాసన్ తీసుకుంటారు.ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ ఘోరంగా విఫలమైన సంగతి తెలిసిందే. ఈ సీజన్ లో తొలి మ్యాచ్ గెలిచి శుభారంభం చేసిన చెన్నై.. ఆ తర్వాత ఆడిన 9 మ్యాచ్ ల్లో 8 మ్యాచ్ ల్లో ఓడిపోయింది. ఓవరాల్ గా 14 మ్యాచ్ ల్లో నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. వచ్చే సీజన్ కోసం మంచి జట్టును తయారు చేస్తాం అని ఐపీఎల్ సమయంలోనే ధోనీ చెప్పాడు. ఈ క్రమంలో ఐపీఎల్ 2025 సీజన్ లో పూర్తిగా నిరాశపర్చిన కొంత మంది ప్లేయర్లను రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. వారెవరో ఇప్పుడు చూద్దాం.

**డెవాన్ కాన్వే**

న్యూజిలాండ్ ఓపెనర్ డెవాన్ కాన్వే ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ కు గత కొన్ని సీజన్ లుగా నమ్మదగిన ఆటగాడు. 2023, 2022 ఐపీఎల్ సీజన్ లలో అద్భుతంగా రాణించి జట్టు విజయాల్లో తన వంతు పాత్ర పోషించాడు. అయితే ప్రస్తుతం కాన్వే ఫామ్ ఏమంత బాలేదు. అతను అంతర్జాతీయ జట్టులో కూడా చోటు దక్కించుకోలేకపోతున్నాడు. ఈ సీజన్ లో చెన్నై సూపర్ కింగ్స్ ఈ కివీస్ ఓపెనర్ ను రూ. 6. 25 కోట్ల ధరకు దక్కించుకున్నారు. అయితే తన పాత్రకు ఏమాత్రం న్యాయం చేయలేదు. ఒక్క హాఫ్ సెంచరీ తప్పితే మిగిలిన మ్యాచ్ ల్లో కనీస ప్రదర్శన చేయలేకపోయాడు. దీంతో రానున్న సీజన్ లో ఈ కివీస్ ప్లేయర్ ను పక్కన పెట్టొచ్చు.

**రాహుల్ త్రిపాఠి**

ఈ సీజన్ లో ఘోరంగా విఫలమైన మరో ఆటగాడు రాహుల్ త్రిపాఠి. పరుగులు చేయడానికి బాగా ఇబ్బంది పడిన త్రిపాఠి.. స్ట్రైక్ రేట్ దారుణంగా ఉంది. కేవలం 96.49 స్ట్రైక్ రేట్‌తో మాత్రమే బ్యాటింగ్ చేశాడు. 11.00 సగటుతో ఈ సీజన్ లో 100 పరుగులు కూడా చేయలేకపోయాడు. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో రూ. 3.80 కోట్లు పెట్టి దక్కించుకున్న త్రిపాఠి.. కొంచెం కూడా న్యాయం చేయలేకపోయాడు. దీంతో రానున్న సీజన్ లో త్రిపాఠిని కొనసాగించడం దాదాపు అసాధ్యం.

**దీపక్ హుడా**

మిడిల్ ఆర్డర్ లో హిట్టర్ గా పనికొస్తాడని తీసుకుంటే దీపక్ హుడా ఒక్క మ్యాచ్ లో కూడా ఆకట్టుకోలేకపోయాడు. మెగా ఆక్షన్ లో రూ. కోటి 70 లక్షలకు చెన్నై జట్టులో చేరిన ఈ హిట్టర్.. ఆడిన తొలి 5 మ్యాచ్ ల్లో 4 సార్లు సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యాడంటే అతని ఫామ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఫామ్ లేకపోయినా చెన్నై పదే పదే అవకాశాలిస్తున్నా ఉపయోగించుకోలేకపోయాడు. ఈ ప్రదర్శనతో చెన్నై హుడాను రిటైన్ చేసుకోవడం కష్టంగానే కనిపిస్తుంది.

## చివరి రోజే ఫలితం: విజయానికి 58 పరుగుల దూరంలో ఇండియా.. చేతిలో 9 వికెట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ ఫలితం ఐదో రోజే రానుంది. ఢిల్లీ వేదికగా అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న ఈ టెస్టులో నాలుగో రోజు టీమిండియా విజయానికి 121 పరుగులు అవసరం కాగా.. ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజ్ లో రాహుల్ (25), సాయి సుదర్శన్ (30) ఉన్నారు. ఇండియా గెలవాలంటే చివరి రోజు 58 పరుగులు చేయాలి. మరోవైపు వెస్టిండీస్ విజయానికి 9 వికెట్లు అవసరం. ఈ టెస్టులో టీమిండియా విజయం దాదాపు ఖాయంగా మారింది. ఐదో రోజు తొలి సెషన్ లో మ్యాచ్ ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాలుగో రోజు రెండో సెషన్ లో టీమిండియా బౌలర్ల సహనాన్ని పరీక్షించిన గ్రేవీస్, సీల్స్ జోడి చివరి వికెట్ కు 79 పరుగులు నెలకొల్పడంతో భారత జట్టు విజయం ఆలస్యం అయింది. ఈ జోడీ కారణంగా మ్యాచ్ ఐదో రోజుకి వెళ్లింది. చివరి సెషన్ లో ఎట్టకేలకు బుమ్రా చివరి వికెట్ తీసి విండీస్ కథ ముగించడంతో టీమిండియా రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ కు వచ్చింది. 121 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన ఇండియా ఆరంభంలోనే ఓపెనర్ జైశ్వాల్ (8) వికెట్ ను కోల్పోయింది. రెండో ఓవర్లో వారికన్ బౌలింగ్ లో భారీ షాట్ కు ప్రయత్నించినా జైశ్వాల్ లాంగన్ లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.

ఈ దశలో రాహుల్, సాయి సుదర్శన్ మరో వికెట్ పడకుండా రోజును ముగించారు. రెండు వికెట్ల నష్టానికి 173 పరుగులతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ నాలుగో రోజు కూడా అదే జోరు కొనసాగించింది. కాంప్‌బెల్, హోప్ జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. తొలి సెషన్ లో వెస్టిండీస్ 79 పరుగులు రాబట్టి కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయింది. 3 వికెట్ల నష్టానికి 252 పరుగులతో నాలుగో రోజు రెండో సెషన్ ప్రారంభించిన వెస్టిండీస్ 66 పరుగుల వ్యవధిలో 7 వికెట్లను కోల్పోయింది. లంచ్ తర్వాత సెంచరీ చేసుకున్న హోప్ ను సిరాజ్ బౌల్డ్ చేయడంతో విండీస్ పతనం మొదలైంది.

ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ రంగంలోకి దిగాడు తన స్పిన్ మ్యాజిక్ తో టెవిన్ ఇమ్లాచ్, ఛేజ్, ఖారీ పియరీలను స్వల్ప వ్యవధిలో ఔట్ చేశాడు. బుమ్రా టైలండర్ల పని పట్టాడు. వారికన్ కు బౌల్డ్ చేసిన బుమ్రా..ఇదే ఊపులో ఆండర్సన్ ఫిలిప్ ను పెవిలియన్ కు పంపాడు. బుమ్రా చివరి వికెట్ తీసుకొని విండీస్ ఇన్నింగ్స్ ను ముగించాడు. తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 5 వికెట్ల నష్టానికి 518 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

## బంతి తగిలి విలవిల్లాడిన రాహుల్.. ఇన్ స్వింగ్ ధాటికి నొప్పితో గ్రౌండ్‌లోనే పడిపోయాడు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ వేదికగా వెస్టిండీస్ తో జరుగుతున్న రెండో టెస్టులో టీమిండియా ఓపెనర్ కేఎల్ రాహుల్ పెద్ద గాయం నుంచి బయటపడ్డాడు. నాలుగో రోజు ఆటలో భాగంగా వెస్టిండీస్ నిర్దేశించిన 121 పరుగుల లక్ష్యాన్ని ఛేజ్ చేయడానికి టీమిండియా బ్యాటింగ్ కు వచ్చింది. రెండో ఓవర్ లో జైశ్వాల్ ఔట్ కావడంతో టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. అయితే జేడెన్ సీల్స్ వేసిన మూడో ఓవర్లో కేఎల్ రాహుల్ ను ఊహించని గాయం ఇబ్బంది పెట్టింది. ఈ ఓవర్ మూడో బంతి ఇన్ స్వింగ్ తిరగడంతో రాహుల్ గజ్జల్లో బంతి బలంగా తగిలింది. నొప్పితో విలవిల్లాడిన రాహుల్ గ్రౌండ్ లో పడిపోయాడు. ఫిజియో వచ్చి రాహుల్ కు చికిత్స అందించడంతో కోలుకున్నాడు. ఎలాంటి గాయం కాకపోవడంతో మళ్ళీ బ్యాటింగ్ ప్రారంభించాడు. విండీస్ బౌలర్లను సమర్ధవంతంగా ఎదర్కొన్న రాహుల్ 54 బంతుల్లో 25 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. తొలి ఇన్నింగ్స్ లో 38 పరుగులు చేసి రాణించిన కేఎల్.. రెండో ఇన్నింగ్స్ లో తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ చేస్తున్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా విజయానికి 121 పరుగులు అవసరం కాగా.. ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది.ప్రస్తుతం క్రీజ్ లో రాహుల్ (25), సాయి సుదర్శన్ (30) ఉన్నారు. ఇండియా గెలవాలంటే చివరి రోజు 58 పరుగులు చేయాలి. మరోవైపు వెస్టిండీస్ విజయానికి 9 వికెట్లు అవసరం. ఈ టెస్టులో టీమిండియా విజయం దాదాపు ఖాయంగా మారింది. ఐదో రోజు తొలి సెషన్ లో మ్యాచ్ ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 5 వికెట్ల నష్టానికి 518 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ లో 248 పరుగులకు ఆలౌట్ అయింది. ఫాలో ఆన్ తో బరిలోకి దిగిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్ లో 390 పరుగులకు ఆలౌటై ఇండియా ముందు 121 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది.

## నితిన్ అన్న.. ఏం జరుగుతుంది? ఏం చేస్తున్నావ్?

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. 23 ఏళ్ల క్రితం ఇండస్ట్రీలోకి జయం మూవీతో వచ్చిన ఆయన.. డెబ్యూతో సూపర్ హిట్ ను అందుకున్నారు. ఆ తర్వాత దిల్ మూవీతో మరో హిట్ ను ఖాతాలో వేసుకున్నారు. మళ్లీ సై సినిమాలో నటించి తెలుగు సినీ ప్రియులను ఫుల్ గా అలరించారు.కానీ సై సినిమా తర్వాత.. నితిన్ 12 ఫ్లాపులు మూటగట్టుకున్నారు. దాదాపు ఎనిమిదేళ్ల పాటు హిట్ దక్కకపోయినా.. వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆ తర్వాత ఇష్క్, గుండెజారి గల్లంతయ్యిందే సినిమాలతో ఆకట్టుకున్నారు. అ ఆ, భీష్మ వంటి చిత్రాలతో అలరించారు. బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్స్ సొంతం చేసుకుని హిట్ ట్రాక్ ఎక్కారు.ఆ తర్వాత మళ్లీ చెక్, రంగ్ దే, మాచర్ల నియోజకవర్గం, ఎక్స్ ట్రా ఆర్డనరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలతో వరుసగా ఆరు ఫ్లాపులతో మళ్లీ కెరీర్ లో వెనుకబడ్డారు. చివరి మూవీ తమ్ముడు అయితే భారీ నష్టాలు తీసుకొచ్చింది. హిట్ అండ్ ఫ్లాపులు నితిన్ కెరీర్ లో అలవాటు అయినప్పటికీ.. ఇప్పుడు మాత్రం పరిస్థితి వేరేలా ఉంది.ఎందుకంటే తమ్ముడు మూవీ తర్వాత నితిన్ కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్మెంట్ ఇప్పటి వరకు లేదు. ఇప్పటికే ఫిక్స్ అయిన ప్రాజెక్టులు కూడా డ్రాప్ అయిపోతున్నాయి. చిత్ర దర్శక నిర్మాతలు నితిన్ బదులు.. వేరే హీరోలను అప్రోచ్ అవుతున్నారు. దీంతో అసలేం జరుగుతుందో.. ఏం చేస్తున్నావ్ అని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. నెక్ట్స్ ఏ మూవీలో నటిస్తున్నారని క్వశ్చన్ చేస్తున్నారు. సరైన హిట్ అందుకుని కమ్ బ్యాక్ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నారు. నిజానికి తమ్ముడు మూవీ తర్వాత ఎల్లమ్మ మూవీ చేయాల్సి ఉంది నితిన్. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఆ సినిమాను నిర్మించనుండగా.. ఆయనే నితిన్ హీరోగా ఎల్లమ్మ చేస్తున్నానని అనౌన్స్ చేశారు. కానీ మళ్లీ మనసు మార్చుకున్నారు. ఇప్పుడు యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో ఎల్లమ్మ మూవీ చేస్తారని తెలుస్తోంది. అదే సమయంలో ఇష్క్ తో మంచి హిట్ అందించిన విక్రమ్ కుమార్.. స్వారీ మూవీని నితిన్ తో చేస్తారని టాక్ వినిపించిం ది. కానీ ఆ సినిమా విషయంలో యూవీ క్రియేషన్స్ వెనకడుగు వేస్తుందని సమాచారం. దీంతో ఆ ప్రాజెక్టు ముందుకెళ్లడం డౌటే.90స్ బయోపిక్ దర్శకుడు ఆదిత్య హాసన్.. నితిన్ తో వర్క్ చేస్తారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు వేరే హీరోతో ఆదిత్య.. నితిన్ తో అనుకున్న సినిమా చేస్తున్నారు. ఇప్పుడు రీసెంట్ గా లిటిల్ హార్ట్స్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న సాయి మార్తాండ్ తో నితిన్ ఓ సినిమా చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. అందులో నిజమెంతో క్లారిటీ లేదు. ఏదేమైనా నితిన్ నెక్ట్స్ ఎవరితో వర్క్ చేస్తారో.. ఎప్పుడు హిట్ అందుకుంటారో వేచి చూడాలి.





మృదువైన పింక్ చీరలో మనోహరమైన చిరునవ్వుతో వాణి భోజన్



సోనాక్షి సిన్హా హృదయాలను గెలుచుకున్న టైమ్‌లెస్ రెడ్ శారీ లుక్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com